ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 20, సెప్టెంబర్ 2023 16 పేజీలు





## మారుమూల గ్రామాలలో సెల్ సిగ్నల్ టవర్‌లు ఏర్పాటు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల

9వ పేజీలో...

అదిష్ఠానం తీరుపై భగ్గుమంటున్న బడుగులు

రాష్ట్ర నాయకుల సాక్షిగా రాజకీయ రచ్చ

గూడెం వేదికగా మారుతున్న రాజకీయ సమీకరణాలు

తీరు మారకపోతే తెగదెంపులే అంటున్న బీసీ సంఘాల నేతలు

# అగ్ర వర్ణాలకే.. అభయ హస్తమా?

### కాంగ్రెస్‌లో కరివేపాకులవుతున్న బీసీలు



బడుగు బలహీన వర్గాలే పునాధులుగా ఎదిగిన కాంగ్రెస్ పార్టీ నేల విడిచి సాము చేస్తోంది. రిజర్వ్‌డ్ స్థానాల పుణ్యమాని గిరిజన, దళితులకు న్యాయం జరుగుతుండగా బడుగు బలహీన వర్గాలకు మాత్రం ఆ పార్టీలో సముచిత స్థానం లేకుండా పోతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది స్థానాల్లో అభ్యర్ధుల గెలుపు ఓటములను నిర్ధేశించగల బీసీలకు ఈ ఎన్నికల్లో ఒక్కస్థానం కూడా కేటాయించే అవకాశం లేనట్లుగా సంకేతాలిస్తున్న నేపథ్యంలో పార్టీ తీరుపై బడగులు భగ్గుమంటున్నారు. కొత్తగూడెంలో ప్రతి ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేసే కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో మాత్రం వలస నేతల పేర్లు పరిశీలిస్తుండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అవసరమైతే మూడు జనరల్ స్థానాల్లో బీసీల తరుపున అభ్యర్ధులను నిలిపే దిశగా తెరవెనుక కార్యచరణ జరుగుతుండటం హస్తం పార్టీకి అపవాదుగా మారబోతోంది.

కొత్తగూడెం, ప్రభాతవార్త

2వ పేజీలో...



# రామా.. ఏమిటీ రాక్షసత్వం

అవును ఆటోకు కట్టుకొని ఈడ్చుకుంటూ వెళ్లడం.. ఆటో బ్రేక్ వేసినప్పుడల్లా గోమాత ఆటోకు తగిలి అల్లాడి పోవడం.. చూపరుల కళ్లు చెమ్మగిల్లేలా చేసిన ఈ దారుణ దృశ్యం పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాద్రిలో కనిపించింది. నాలుగు కిలోమీటర్ల దూరం పాటు జరిగిన ఈ నరక యాతనలో గోమాత పడిన వేదన అధికారుల హృదయాలను మాత్రం కదిలించలేకపోయింది.

2లో...

భద్రాచలం, ప్రభాతవార్త :

దక్షిణ అయోధ్యలో సాక్షాత్తు శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాల నిర్వహకుడు నిర్లక్ష్యం కారణంగా గోమాతను ఆటోకు కట్టి సుమారు 4 కిలోమీటర్లు ఈడ్చుకుంటూ గోశాలకు తీసుకువెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానం ఆవరణలో నిర్వహించే గోశాల కేవలం ఒక రెండు గోవుల



2లో...

# వ్యక్తి దారుణ హత్య

డాగ్ స్క్వాడ్ వచ్చి ఆధారాలు సేకరణ

ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త: ఇల్లందు మండల పరిధిలోని బొజ్జాయిగూడెం పంచాయతీ సమ్మక్క సారక్క గద్దెల సమీపంలో ఓ వ్యక్తిని హత్య చేసిన ఘటన మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది.



2వ పేజీలో...

### మహిళా బిల్లుతో ఆశావహ రాజకీయ నేతల్లో..

# గుబులు

నియోజకవర్గాల పునర్విభజన తరువాతే రిజర్వేషన్ల అమలు

మారనున్న అసెంబ్లీ, పార్లమెంట్ రిజర్వేషన్లు

ఉమ్మడి జిల్లాలో 2ఎస్టీ, 1జనరల్, 1ఎస్సీ స్థానాల్లో మహిళలు

తెలంగాణాలో 'జమిలీ' ఎన్నికలకే అవకాశమా?

మధిర, ప్రభాతవార్త

కేంద్ర క్యాబినెట్ మహిళా బిల్లు అమోదించడం ద్వారా తీసుకున్న సంచలన నిర్ణయం రాజకీయ పార్టీల్లో ప్రత్యేకించి సార్వత్రిక ఎన్నికల్లో ఆశావహులుగా ఉన్నవారి గుండెల్లో గుబులు రేకెత్తించేదిగా మారింది. చట్టసభల్లో 33శాతం సీట్ల కేటాయింపునకు సంబంధించి తెలంగాణ క్యాబినెట్‌లో ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ కేటాయించిన టిక్కెట్ల రిజర్వేషన్ ప్రాతిపదికన మొత్తం 119 అసెంబ్లీ స్థానాలకు గాను సుమారుగా 40 స్థానాల్లో

# అగ్రవర్ణాలకే అభయ హస్తమా?

**(మొదటి పేజీ తరువాయి..)**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేతల ఒంటెద్దు పోకడలు అధికార బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్‌లో బీసీ చిచ్చు చెలరేగగా ఇదే అదునుగా ప్రత్యర్థులు తమదైన శైలిలో బడుగుల జపం అందుకున్నారు. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు జనరల్ స్థానాలు ఉండగా అధికార బీఆర్ఎస్ కొత్తగూడెంలో బీసీ అభ్యర్థికే పెద్ద పీట వేసిన విషయం విధితమే. అయితే కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఇందుకు భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలతో పాటుగా కొత్తగూడెం నియోజకవర్గంల్లోనూ అగ్రవర్ణాల అభ్యర్థులనే పోటీలో ఉంచేలా సంకేతాలు ఇస్తుండటంతో పాటు స్థానికేతర నేతలను గూడెం క్యాడర్‌పై రుద్దేలా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారన్న వేదన స్థానికంగా అన్ని వర్గాల నుండి వ్యక్తమవుతోంది.

ప్రధానంగా స్థానిక శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్‌లో ఉన్నంతకాలం ఆయనకు ఇక్కడ టిక్కెట్ కేటాయిస్తూ వచ్చింది. ఆయన బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచుకున్న నాటి నుండి స్థానికంగా ఎడవల్లి కృష్ణ అన్నీ తానై పార్టీ కోసం పనిచేస్తున్నారు. గతంలో గెలుపు అంచుల వరకు వెళ్లిన ఎడవల్లి స్థానికంగా ప్రజల్లో గట్టి పట్టుకలిగి ఉన్న విషయాన్ని ఏ ఒక్కరూ కొట్టివేయలేరు. అయితే బీసీ అభ్యర్థులకే టిక్కెట్ కేటాయించడమనేది కాంగ్రెస్‌లో గత రెండున్నర దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తుండగా ఈ ఎన్నికల్లో మాత్రం బీసీ అభ్యర్థి స్థానంలో అగ్రవర్ణాలకు చెందిన అభ్యర్థులను రంగంలోకి దింపేలా అధిష్టానం సదరు నేతలకు ఇప్పటికే సంకేతాలిచ్చినట్లు తెలుస్తుండటాన్ని పార్టీలో బలంగా ఉన్న బీసీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. ఎడవల్లి కృష్ణ లేదా మారో బీసీ అభ్యర్థికైనా టిక్కెట్ కేటాయించకుండా కాంగ్రెస్ పెద్దలు బీసీయేతర నేతలను తమపై రుద్దితే బడుగులంతా సంఘటితంగా తమ సత్తా ఏమిటో చూపేలా కూడా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మూడు జనరల్ స్థానాల్లో ఒక్క స్థానంలోనూ తమకు పోటీ చేసే అర్హత లేదని కాంగ్రెస్ పార్టీ నిర్ణయిస్తే ఇక తమ ఓట్లతో కూడా ఆ పార్టీకి అవసరం లేదని భావించాల్సి వస్తుందన్న భావన ఆయా నేతల్లో వ్యక్తమవుతోంది. అగ్రవర్ణాలకు పెద్ద పీట వేస్తూ రిజర్వ్‌డ్ స్థానాల్లో గిరిజన, దళితులను సరిపెడుతున్న కాంగ్రెస్ తమను మాత్రం ఆది నుండే కరివేపాకులానే చూస్తుందన్న అసంతృప్తులు బడుగు నేతల నుండి వ్యక్తమవుతున్నాయి.

కాంగ్రెస్ నేతల తీరు ఇలానే ఉంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ వర్గాలన్నీ కలిసి మూడు జనరల్ స్థానాల్లో తమ అభ్యర్థులను నిలపడం ద్వారా తమను చులకన చేసిన పార్టీలకు తగు గుణపాఠం చెప్పేలా కార్యచరణ కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకుల ముందే బీసీ నేతలు తమకు జరుగుతున్న అన్యాయంపై విరుచుకుపడటం ఇందుకు తార్కాణంగా చెప్పవచ్చు.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో రగులుతున్న బడుగుల బడబాగ్నిని ఆపార్టీ ఏ రీతిలో చల్లబరుస్తుందో వేచిచూడాల్సి ఉంది.

# రామా ఏమిటీ రాక్షసత్వం..

**(మొదటి పేజీ తరువాయి..)క**

వరకే ఉంచుటకు ఏర్పాటు చేయగా దేవాలయంకు వచ్చేభక్తులు గోవులకు పూజలు నిర్వహించి పశుగ్రాసం అందిస్తుంటారు. అయితే రామాలయానికి అతి సమీపంలో ప్రధాన గోశాల నిర్వహిస్తూ ఉండేవారు. ఇటీవల కాలంలో రాష్ట్ర విభజనలో భాగంగా ఆంధ్రలో కలిసిన పురుషోత్తపట్నంలోని రామాలయం భూములు అయిన 889.5 ఎకరాలలో నుండి 109 ఎకరాలకు భూమిని గోశాలకు కేటాయిస్తూ దేవస్థానం అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అట్టి భూమిలో దాతల ద్వారా ఏర్పాటు చేసిన రెండు ప్రధాన షెడ్‌లలో 55 గోవులతో గోశాల నిర్వహిస్తున్నారు. రామాలయం నుండి సుమారు 4 కిలోమీటర్ల దూరంలో పురుషోత్తపట్నంపంచాయతీలో ఉన్న గోశాల నుండి వారానికి ఒక సారి 1 లేదా 2 గోవులను రామాలయం ఆవరణలో నిర్వహిస్తున్న గోశాలకు తీసుకువచ్చి భక్తులకు అందుబాటులో ఉంచుతారు. అప్పటి వరకు ఉన్న గోవులను తిరిగి గోశాలకు తరలిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆవు, దూడలను రామాలయ గోశాల నుండి ప్రధాన గోశాల అయిన పురుషోత్తపట్నానికి తరలించడానికి దేవస్థానానికి చెందిన ఆటోలో దూడను ఎక్కించి ఆవు మెడకు తాడు వేసి ఆటో వెనుక భాగాన కట్టి రామాలయ పురవీధుల మీదుగా పట్టణ నడివీధుల్లో వేగంగా ఆటో నడుపుతూ అదే వేగంతో గోమాతను మధ్యాహ్నం ఎండలో ఉరుకులు పెట్టిస్తూ తీసుకువెళ్తున్న తీరును చూసి దారి పొడువునా ప్రజలు మనస్సును కలచివేసింది. జన సమూహాలలో ఆటోకు బ్రేకులు కట్టినప్పుడు ఒక్కసారిగా గోమాత ఆటోను గుద్దుకుని బాధతో అరవడం, నోటి నుండి నురగలు కార్చడం చూసిన జంతు ప్రేమికులు గోశాల నిర్వహకుల తీరుపై మండిపడ్డారు. ఈ తతంగం అంతా గోశాల నిర్వహకుడి పర్యవేక్షణలోనే జరగడం గమనార్హం.

**-తాత్కాలిక ఉద్యోగిపై చర్యతో సరిపెట్టిన ఈవో**

సాక్షాత్తు శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాంగణం నుండి గోశాల వరకు జరిగిన హృదయవిధారకమైన సంఘటనను దేవస్థాన కార్యనిర్వహణాధికారి రమాదేవి దృష్టికి జంతు ప్రేమికులు తీసుకెళ్ళారు. దీంతో తక్షణమే స్పందించిన కార్యనిర్వహణాధికారి సంఘటనకు బాధ్యుడిని చేస్తూ ఆటోడ్రైవర్ (గోశాలలో పనిచేసే తాత్కాలిక సిబ్బంది)ను విధుల నుండి తొలగించారు. అసలు ఆటో డ్రైవర్ ఏ విధంగా బాధ్యుడు అవుతాడని, గోవులను దేవస్థాన గోశాల నుండి ప్రధాన గోశాల అయిన పురుషోత్తపట్నంకు తరలించే సమయంలో గోశాల నిర్వహకుడికి బాద్యత లేదా అని జంతుప్రేమికులు ప్రశ్నిస్తున్నారు. గోమాతను ఆటోకు కట్టి






మండుటెండల్లో సుమారు 4 కిలోమీటర్లు తరలించిన సమయంలో గోశాల నిర్వహకుడు ద్విచక్రవాహనంపై ఆటోతో పాటే ప్రయాణించినట్లు సాక్షాత్తు వీడియోల ద్వారా సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్న ఎందుకు చర్యలు తీసుకోలేదని జంతు ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు.

**-గోమాతను హింసించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్న ఎస్పీసీఏ కమిటీ సభ్యులు**

సాక్షాత్తు శ్రీసీతారాముడి సాక్షిగా గోవులను హింసించిన గోశాల నిర్వహకుడిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎస్పీసీఏ కమిటీ సభ్యుడు ఉదయ్‌కుమార్,దొడ్డిపట్ల మణికంఠలు ప్రశ్నించారు. భద్రాచలంలో జంతు ప్రేమికుడిగా, ఎక్కడ మూగ జీవాలకు కష్టం వచ్చినా చలించిపోయే ఉదయ్‌కుమార్ గోమాతను ఆటోకు కట్టి ఈడ్చుకు వెళ్తున్న సమాచారం తెలుసుకుని హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకుని గోశాల నిర్వహకుడిని ఇది సరైన పద్దతి కాదు ..తక్షణమే ఆటోను ఆపి వేయాలని ప్రశ్నించినా లెక్క చేయకుండా అదే విధంగా గోశాలకు తరలించారని ప్రభాతవార్తతో ఆవేదన వ్యక్తం చేశారు. గోవులను తరలించడానికి వాహనానికి ఫ్లాట్‌ఫాం ఏర్పాటు చేసి స్వేచ్ఛగా వాహనంపైకి ఎక్కించాలని లేదా .. కాలినడకన ఉదయం పూట కానీ, సాయంత్రం సమయంలో కానీ తరలించాలని అన్నారు. ఆ విధంగా కాకుండా గోవును హింసిస్తూ, బాధకు గురి చేస్తూ హృదయ విధారకరంగా మండుటెండల్లో ఈ విధంగా తరలించడానికి బాధ్యులైన గోశాల నిర్వహకుడు శ్రీనివాసరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉదయ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# వ్యక్తి దారుణ హత్య

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బొజ్జాయిగూడెం గ్రామానికి చెందిన మారుతి శ్రీను (38) ప్రతి రోజు మాదిరిగానే తన పొలం వద్ద ఉన్న కుక్కలకు అన్నం పెట్టేందుకు వెళ్లాడు. ఆలస్యమైన ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చి తల్లి ఒకరిని తీసుకొని ద్విచక్ర వాహనంపై వెళ్లడం జరిగిందని తెలిపారు. పొలానికి వెళ్లే మార్గం మధ్యలో మృతుడి ద్విచక్ర వాహనం ఉండడంతో అనుమానం వచ్చి కొంచెం ముందుకు వెళ్లగా శ్రీను మృతదేహం కనిపించడంతో గ్రామస్థులు ఘటన స్థలానికి వెళ్లారని తెలిపారు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతిపై అనుమానం రావడంతో పోలీసులు డాగ్ స్వాడ్‌కు సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. మృతునికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారడు ఉన్నారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళా బిల్లుతో ఆశావహ రాజకీయ నేతల్లో గుబులు

**(మొదటి పేజీ తరువాయి..)**

మహిళలకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఏర్పడనుంది. ప్రస్తుతం సిఎం కెసిఆర్ 115 మందికి సీట్లను కేటాయిస్తూ అభ్యర్థులను ప్రకటించిన క్రమంలో వీరిలో కేవలం ఏగుగురు మహిళలకు మాత్రమే అవకాశం దక్కగా, మిగిలిన 33మంది అభ్యర్థులను ఎంపిక చేయాల్సిరానుండడంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో మార్పులు అనివార్యంగా మారనుంది.

**తెరపైకి నియోజకవర్గాల పునర్విభజన బిల్లు :**

రాష్ట్ర విభజన బిల్లులో భాగంగా నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ఇప్పటివరకు సానుకూలతను ప్రదర్శించకపోవడం జరుగుతూ వస్తున్నది. కేంద్రం దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలను (జమిలీ) నిర్వహించేందుకు యోచిస్తున్న క్రమంలో వ్యూహాత్మకంగానే మహిళా బిల్లును ఆమోదింపచేసేందుకు, చట్టబద్దతను తీసుకువచ్చేందుకు సిద్ధమైందని తెలుస్తోంది. 2009లో ఉమ్మడి రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన తరువాత శాసనసభ, పార్లమెంట్ స్థానాల రిజర్వేషన్లు, భౌగోళిక పరిధిని నిర్ణయించడం జరిగిందనేది విధితమే. ఈ ప్రక్రియ ద్వారా 2024 వరకు రిజర్వేషన్లు యథాతదంగానే కొనసాగనుండగా, ఒకవేళ మహిళాబిల్లు చట్టబద్దతకు అనుకూలంగా సీట్లకేటాయింపు ప్రక్రియను చేపట్టాలంటే రాజ్యాంగసవరణతో కూడిన నియోజకవర్గాల పునర్విభజనను చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈమేరకు మహిళాబిల్లు చట్టబద్దత సాధించేందుకు కొంతసమయం పట్టనుండగా, రాష్ట్రాలలో సెగ్మెంట్ల పునర్విభజనకు ప్రక్రియను చేపట్టి పూర్తిచేసేందుకు మరికొంతకాలం పడుతుందనేది సుస్పష్టం. ఆతరువాతే సామాజికవర్గాలు,జనాభా,భౌగోళికస్థితి అంశాలను పరిగణలోకి తీసుకుని నియోజకవర్గాల వారిగా రిజర్వేషన్‌ను నిర్ధారించే అవకాశం ఉందనేది వెల్లడవుతుంది. ఈపరిణామాల నేపధ్యంలో తెలంగాణాలో నిర్దేశిత సమయం మేరకు అక్టోబర్‌లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాల్సి ఉండగా, మహిళాబిల్లు,నియోజకవర్గాల పునర్విభజన అంశాలు,రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియల క్రమంలో మరో ఆరునెలలు సమయం తప్పనిసరి. దీంతో పార్లమెంట్ ఎన్నికలతో పాటే తెలంగాణ రాష్ట్రంలో, ఎపిలో ఎన్నికలు (మినీజమిలీ) జరిగే అవకాశం ఉంది.

ఉమ్మడిజిల్లాపై ప్రభావం : ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మహిళాబిల్లు ప్రభావం ఎక్కువగా కనిపించే అవకాశం ఉంది. జిల్లాలో ఉన్న పది నియోజకవర్గాలలో పాలేరు,ఖమ్మం,కొత్తగూడెం 3స్థానాలు ఓసి(జనరల్) కాగా,మధిర,సత్తుపల్లి రెండు ఎస్సీ స్థానాలు, మిగిలిన ఇల్లందు, వైరా, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట 5ఎస్టీ స్థానాలున్నాయి. రాష్ట్రంలో ఎస్టీలకు కేటాయించిన స్థానాలలో జనాభా దామాషా ప్రకారం ఉమ్మడిజిల్లాలోని 5ఎస్టీస్థానాల్లో 2మహిళలకు దక్కనున్నాయి. అలాగే ఎస్సీలకు కేటాయించిన మధిర,సత్తుపల్లిలలో ఒకటి మహిళలకు కేటాయించే అవకాశం ఉంది.

ఈక్రమంలోనే జనరల్ స్థానాలుగా ఉన్న ఖమ్మం,పాలేరు,కొత్తగూడెంలలో ఒకటి మహిళలకు రిజర్వుఅవనున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రత్యేకించి ఉమ్మడిఖమ్మం జిల్లాలో నెలకొన్న రాజకీయపరిస్థితుల నేపధ్యంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్నవారికి మహిళారిజర్వేషన్ కొంత ఇబ్బందికరంగా మారనుండగా, జిల్లా రాజకీయాల్లో పెనుమార్పులకు ఆజ్యంపోసే విధంగా కాంగ్రెస్‌పార్టీలో చేరిన పొంగులేటిశ్రీనివాసరెడ్డి, తుమ్మలనాగేశ్వరరావుతో పాటు ఆశావహులుగా ఉన్న వారికి జనరల్ స్థానం మార్పు ఆశనిపాతంగా మారే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, ఎస్సీలకు కేటాయించిన మధిర,సత్తుపల్లి నియోజకవర్గాలలో ఏదో ఒకస్థానం మహిళకు దక్కనుండగా, ఈరెండు స్థానాల్లో మధిర నుండి మూడసార్లు ప్రాతినిధ్యం వహిస్తున్న సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క, సత్తుపల్లి సెగ్మెంట్‌లో హాట్రిక్‌తో పాటు నాల్గవసారి సండ్రవెంకటవీరయ్య ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. మహిళల జనాభా దామాషా ప్రకారం రెండు సెగ్మెంట్లలో మహిళల ఓట్లు ఎక్కువగానే ఉండడంతో ఒకవేళ సత్తుపల్లిని మహిళకు కేటాయిస్తే ప్రత్యామ్నాయంగా సండ్ర మధిర నుండి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. అలాగే ఎస్టీ నియోజకవర్గాలలో కూడా ఇల్లెందు, పినపాక లేదా వైరా స్థానాలు మహిళలకు దక్కే అవకాశం ఉంది. దీంతో ఇప్పటికే అభ్యర్థుల ప్రకటనతో ముందంజలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మహిళలకు కేటాయించాల్సిన స్థానాలలో అభ్యర్థులను నిలుపేందుకు ఇబ్బంది ఎదురుకాకపోగా, ఈ పరిణామం మాత్రం కాంగ్రెస్‌పార్టీకి అయోమయానికి సందిగ్ధానికి గురిచేసిందని చెప్పవచ్చు. అయితే మహిళాబిల్లు ఆమోదం పొందినప్పటికీ ఈబిల్లు పూర్తిస్థాయిలో చట్టబద్దతకు అవసరమైన రాష్ట్రాల శాసనసభల్లో బిల్లు ఆమోదం పొందడం, ఆతరువాత తిరిగి పార్లమెంట్ అంగీకారంతో రాష్ట్రపతి ఆమోదం ద్వారా అమలుకు రానున్నది.

# పనిచేస్తున్న బ్యాంకుకే కన్నమేసిన క్యాషియర్

**-సిరిపురం ఎపిజివిబిలో రూ.16.97లక్షలు మాయం- ఆలస్యంగా వెలుగులోకి సంఘటన**
**- కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్న మధిర రూరల్ ఎస్ఐ**

మధిర,సెప్టెంబర్19ప్రభాతవార్త
తాను పనిచేస్తున్న బ్యాంకులో రోజువారి లావాదేవీలకు సంబందించి బ్యాంకులో భద్రపర్చాల్సిన నగదును నమ్మకంతో మాయం చేస్తూ అధికారులను బురిడీకొట్టించి క్యాషియర్ రూ.16.97లక్షలను కాజేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలోని ఎపిజివిబి బ్యాంకులో జరిగిన ఈవ్యవహారానికి సంబందించి మేనేజర్ కొర్రపాటిరవి ఇచ్చిన ఫిర్యాదుమేరకు రూరల్ ఎస్ఐ ఉఫతుల్‌రఫి కేసునమోదుచేసారు. వివరాలు ఇలా ఉన్నాయి. బ్యాంకులో క్యాషియర్‌గా విధులు నిర్వహిస్తున్న బొద్దుకోళ్ళసురేష్ బ్యాంకు లావాదేవీలకు సంబందించి నిబంధనలకు అనుగుణంగా రోజువారి విధుల్లో బ్యాంకుకు ఖాతాదారులుగా ఉన్నవారు డిపాజిట్ చేసిన పెద్దమొత్తాలను బ్యాంకు లాకర్‌లో ఉంచకుండా తనతో తీసుకు వెళ్ళేవాడు. ఖాతాదారుని ఖాతాలో జమచేయ డంతో పాటు ఆన్‌లైన్‌బ్యాంకు నమోదుల్లో కూడా యదావిధిగా చేసిన క్యాషియర్, నగదును మాత్రం స్వహాచేస్తుండేవాడు. బ్యాంకుమేనేజర్‌తో పాటు సిబ్బంది. ప్రత్యేకించి క్యాషియర్‌తో ఉన్న నమ్మకంమేరకు రోజువారి నగదుజమ,చెల్లింపుల వివరాలు నమోదుచేసే వాల్ట్‌రిజిష్టర్‌లో మాత్రమే చూసి బ్యాంకు ప్రారంభ,ముగింపు వ్యవహారాలను పూర్తిచేసేవారు. ఇలా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న క్రమంలో గతనెల ప్రారంభరోజుల్లో ఒకరోజు బ్యాంకుసమయంలో లక్షరూపాయల నగదును తీసుకుని బయటకు వెళ్ళిన క్యాషియర్ సురేష్ ఆతరువాత ఫోన్‌ను స్విచ్‌ఆఫ్‌చేయడంతో అనుమానం వచ్చిన మేనేజర్ ఉన్నతాధికారికి సమాచారం ఇచ్చాడు. దీంతో సురేష్‌ను విచారించిన అధికారులు, బ్యాంకులో జరిగిన లావాదేవీలు, బ్యాంకువద్ద ఉన్న నగదునిల్వలను పరిశీలించగా, సుమారు రూ.16,97,382లు తేడా రావడంతో ఇతనిపై శాఖాపరమైన చర్యల్లో బాగంగా విధులనుండి తొలగించడం జరిగినట్లు సమాచారం. ఈమేరకు జరిగిన నగదు అపహరణకు సంబందించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మేనేజర్ రవి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఫి తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నాడని ఆయన తెలిపారు.

## సత్తుపల్లిలో కొలువైన గణనాధులు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:
వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సత్తుపల్లి పట్టణంతో పాటు మండలం లో పలు గ్రామాలలో మండపాలు ఏర్పాటు చేయడంతో గణనాధులు కొలువుదీరారు. ఏడాదిలో మొదటిగా వచ్చే హిందూ సాంప్రదాయ పండుగలలో వినాయక చవితి అత్యంత భక్తి శ్రద్దలతో తొమ్మిది రోజుల పాటు గ్రామాలలో కుల మతాలకు అతీయుతంగా పగలు ప్రత్యేక పూజలు చేసి రాత్రి వేళల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంల పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంటారు. వినాయక చవితి పలు గ్రామాలతో పాటు సత్తుపల్లి పట్టణంలో కూడా పలు ప్రాంతాలలో విగ్రహాలు ఏర్పాటు చేసి నిర్వాహకులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో సత్తుపల్లి పట్టణ శివారు



జేవీఆర్ పార్క్ ఎదురుగా శ్రీ ప్రసన్న గణపతి తత్వ తరంగిణి ఆధ్వర్యంలో నిర్వాహకులు సిరి గోల్డ్ శ్రీనివాసరావు, కొత్తూరు ప్రభాకర్, కంచర్ల సత్యం తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 25వ ఉత్సవ నవరాత్రుల వేడుకలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా పట్టణంలో వాసవిక్లబ్ స త్తుపల్లి గ్రేటర్ మరియు సత్తుపల్లి ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కోదండ రామాలయం పక్కన 14వ గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వ్యవస్థాపక అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, గౌవర అధ్యక్షులు కొత్తూరు ఉమా మహేశ్వరారవు, కొత్తూరు ప్రభాకర్‌రావు, గుడిమెట్ల గాంధీ, సోమిశెట్టి శ్రీధర్, గంగి శెట్టి గంగాధర్, గడిదేశి కుమార్, ఉత్సవ కమిటీ చైర్మన్ గుండు ఉమా మహేశ్వరరావు మరియు తదితరుల ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ ఎంపిపి చింతలపాటి వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, మండల యువత అధ్యక్షులు వల్లభవ నేని పవణ్, పర్వతనేని వేణు, వి. వెంకటేశ్వ రరావు, జె. రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## బోనస్ ఓటర్లను తొలగించండి

సత్తుపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:
సత్తుపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఉన్న డుప్లికేట్ ఓటర్లను పరిశీలించి ఓటర్ల జాబితా నుండి తొలగించాలని సత్తుపల్లి నియోకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి వినితిపత్రం అందజేశారు. గత ఐదు సంవత్సరాల నుండి నియోజకవర్గ పరిధిలో ఉన్న తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి,, వేంసూరు మండలాల్లో నమోదై ఉన్న డూప్లికేట్ ఓటర్లు, మరియు మరణించిన మరియు ఇతర ప్రాంతాలలో వారివి నమోదైన్న ఓట్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అసలైన ఓటర్లను జాబితాలో పొందు పరచాలని కొండూరు సుధకర్ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాటేపల్లి కిరణ్ కుమార్, ఎం.



జనార్ధన్, మైబు, బి. కృష్ణారెడ్డి, అబిలాష్, ఎం. రమేష్, ధరావత్ నాగరాజు, యాసా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గణపతికి కొండూరు ప్రత్యేక పూజలు

సత్తుపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:
గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని అవణి వెంచర్‌లో ఏర్పాటు చేసిన గణనాధుడిని కాంగ్రెస్ నాయకులు కొం దూరు సుధాకర్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు.అవణి వెంచర్‌లో ఉత్సవ కమిటి కొండూ రుని ప్రత్యేకంగా ఆహ్వానించి వారికి స్వాగ తం పలికారు. గణనాధుడికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కొండూరు వేడుకున్నారు. ఆయన వెంట కౌన్సిలర్ రాంబాబు పాల్గొన్నారు.



**టైలర్ పరామర్శించిన కొండూరు :**
సత్తుపల్లి పట్టణానికి చెందిన టైలర్ సంఘం అధ్యక్షుడు డిఎన్. చారి ఇటీవల స్వర్శ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేయించుకొని చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకొని నియోజకవర్గ కాంగ్రెస్ నేత కొండూరు సుధాకర్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చారి త్వరగా కోల్కోవాలని ధైర్యం చె ప్పారు. ఆయన వెంట సీపిఐ నాయకులు యోబు, దురిశెట్టి శ్రీను, దొడ్డా అబ్బులు, పవణ్ కళ్యాణ్, హరీశ్, ఆంజనేయులు ధరావత్ నాగరాజు పాల్గొన్నారు.



## కల్లూరులో గంజాయి కలకలం..?

కల్లూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
కల్లూరు మండల పరిధిలోని హనుమతండా పంచాయతీ పరిధిలో ఓ వ్యక్తి వద్ద గంజాయి దొరికినట్లు మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ వ్యక్తి ఆవరణలో గంజాయి ఉన్నట్లు సమాచారం. కల్లూరు పట్టణంలో ఈ విషయమై చర్చించుకుంటున్నారు. పోలీస్‌ల అదుపులో ఆ వ్యక్తితో విచారణ జరుగుతున్నట్లు కల్లూరులో చర్చనీయాంశమైంది.

# నేరాలు-దారుణాలు

## కోణార్క్' ఎక్స్‌ప్రెస్‌లో 45కిలోల గంజాయి పట్టివేత



మధిర,సెప్టెంబర్19ప్రభాతవార్త
విశ్వసనీయ సమాచారం మేరకు భువనేశ్వర్‌నుండి ముంబయికి వెళ్ళు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో సుమారు 45.52కిలోల ఎండుగంజాయి స్వాధీనం చేసుకున్నట్లు మధిర జిఆర్‌పి ఎస్ఐ పి.భాస్కర్‌రావు తెలిపారు. ఎక్సైజ్‌శాఖ పోలీసులు, జిఆర్‌పి పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈతనిఖీల్లో స్లీపర్‌కోచ్‌లో ఒక బ్యాగుతో పాటు రెండు సూపర్‌సంచులలో ఉంచిన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా వీటికి సంబందించి నిందితులు ఎవరు దొరకలేదని,కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాస్కర్‌రావు తెలిపారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



నేలకొండపలి ్లలోని పెట్రోల్‌బంక్ సెంటర్ నందు మంగళవారం హటాత్తుగా గుండెపోటుకు గురై భూక్య కాల అనే వ్యక్తి రోడ్డు పైన పడి మృతి చెందాడు. ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామంకు చెందిన భూక్య కాల సొంత పనుల నిమిత్తం నేలకొండపల్లి లోని పెట్రోల్‌బంక్ సెంటర్‌కు రాగా హటాత్తుగా గుండెపోటుకు గురై రోడ్డు పైననే కుప్ప కూలిపోయాడు. దీంతో 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలంకు చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది రోడ్డు పై పడిపోయిన వ్యక్తిని పరీక్షించి గుండెపోటుతో మృతి చెందినట్లు చెప్పారు

## డెంగ్యూతో మహిళ మృతి

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాత వార్త
ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు ఏర్పుల లింగయ్య భార్య సునీత (33) డెంగ్యూతో మంగళవారం మృతి చెందారు. మూడు రోజులుగా డెంగ్యూతో బాధ పడుతూ ఖమ్మం నగరంలోని ఆరోగ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ



పరిస్థితి విషమించి మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సందర్శించి ఎర్రజెండాను కప్పి పూలమాలలువేసి నివాళ్లర్పించారు.
ఆమె భర్తను ఓదార్చి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు. నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, బానోతు రాంకోటి, యడ్లపల్లి శంకరయ్య, న్యాయవాది ఒరుగంటి శేషగిరావు, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు రండి రంగారావు, వెన్నం భాస్కర్, వెంపటి సురేందర్, రామిడి రమేష్, రాము, గణపరపు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు తహశీల్దార్‌కు తప్పిన ప్రమాదం

కల్లూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



కల్లూరు తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ మధ్యాహ్న సమయంలో భోజనం చేసి, తిరిగి కార్యాలయంకు టర్న్ అయ్యే సమయంలో ఆయన ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి మహారాష్ట్ర టూ ఒరిస్సా వెళుతున్న లారీ ఢీకొట్టింది. దీంతో కారు వెనుక భాగం దెబ్బతింది. తహశీల్దార్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. లారీ డ్రైవర్‌ను మహారాష్ట్రకు చెందిన వ్యక్తిగా గుర్తించి పోలీస్‌లు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై రఘు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తహశీల్దార్‌ను ఫోన్‌లో పరామర్శించారు.




## మానవత్వం చాటుకున్న చేయూత ట్రస్ట్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల పరిధిలోని మారంపల్లి బంజర గ్రామంలో పంచాయతీ వార్డు మెంబర్, చేయూత ట్రస్ట్ మెంబర్ సెనగ మల్లేశ్వరరావు అనే వ్యక్తి గత 20 రోజుల క్రితం పాల్వంచలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో రెండు నెలలు విశ్రాంతి తీసుకోవాలిన డాక్టర్లు సూచించడంతో సమాచారం తెలుసుకున్న మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ మంగళవారం వారి నివాసానికి వెళ్లి గాయపడిన మల్లేశ్వరరావును పరామర్శించి రూ.12వేలు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంటో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీ నారాయణరెడ్డి, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల నిరసనకు సీపీయం మద్దతు

సారపాక ప్రభాతవార్త:



తెలుగుదేశం నిరసనకు బూర్గంపహాడ్ సిపిఎం పార్టీ మండల కమిటీ సంఘీభావం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సారపాక సెంటర్ వద్ద నిర్వహిస్తున్న నిరసన దీక్షకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరావు మాట్లాడుతూ.. తెలుగుదేశం నాయకులకు సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా రాజకీయాలలో వ్యక్తిగత కక్షలు మంచివి కావని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు పేరు, ప్రతిష్ట ఉన్న వ్యక్తి అని, ఆధారం లేని కేసులో అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. అధికారం బలముతో కేంద్రంలో బీజేపీ ప్రతిపక్షాలపై దాడులు చేస్తుందని, అదే పద్ధతులను రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు ఆ విధంగా అనుసరిస్తున్నాయని అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టును చూస్తుంటే కచ్చితంగా దాని వెనక బీజేపీ పెద్దలు ఉన్నారని స్పష్టమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమలో పాపినేని సరోజన, పాండవుల రావణాసు, రాయల వెంకటేశ్వర్లు, కందుకూరి నాగేశ్వరావు, సాధిక మీనా తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా ఏ.వీ.రామారావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా ఏ.వీ.రామారావు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. గత కొంతకాలంగా ఇంచార్జ ప్రధానోపాధ్యాయుడుగా ఉన్న అపకా శంకర్ నుండి ఆయన బాధ్యతలను తీసుకున్నారు. గతంలో ఈ దుమ్ముగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేశానని, దుమ్ముగూడెం ఉన్నత పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు ముసలి రాంబాబు, ఎస్కే హుస్సేన్అహ్మద్, పలువురు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలో గత కొన్ని రోజులుగా సమ్మె బాట పట్టిన అంగన్వాడి సిబ్బందికి, సంబంధించిన న్యాయపరమైన అంశాలపై వారికి మండల కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతూ, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చేలా మద్దతుగా కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మంద నాగరాజు నేతృత్వంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమన్వయంతో మంగళవారం వారికి దీక్షాస్థలివద్ద సంఘీభావ నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసీ రాష్ట్ర నాయకులు పెద్దలు మారం వెంకటేశ్వరరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు దాసరి సాం, వీరబాబు, కైపు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, పోలుకొండ ప్రభాకర్, చిప్పా రాజు, ధర్మయ్య, బద్రు, యూత్ కాంగ్రెస్ సభ్యులు నిమ్మల హరీష్ యాదవ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు భూక్యా సుగుణ, యువజన శ్రేణులు కోర్సా వెంకట్, ముద్రం రాంబాబు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ ర్యాలీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలో మంగళవారం అఖిలపక్ష నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య పాల్గొని మాట్లాడుతూ .. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మాజీ సీఎంను అరెస్టు చేయడం దారుణమని అన్నారు. బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సీతారాంపురం గ్రామంలోని శివాలయం వద్ద చంద్రబాబును విడుదల చేయాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమరం దామోదర్‌రావు, కొడాలి శ్రీనివాస్, యలమంచి వంశీకృష్ణ, లంకా శ్రీనివాస్, బొల్లోజు వేణు, కొడాలి లోకేష్‌బాబు, సంగీతరావు, శివరామకృష్ణ, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పైడాకులమడుగు గ్రామంలో వైద్యశిభిరం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రేణుకారెడ్డి ఆధ్వర్యంలో ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలం పైడాకులమడుగు గ్రామంలో మంగళవారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. గ్రామంలో 54 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఐదుగురు జ్వరపీడితుల వద్ద రక్తపూతలు సేకరించి మందులను పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలను పరీక్షించారు. ఈ సందర్భంగా డా.రేణుకారెడ్డి ప్రజలతో మాట్లాడుతూ .. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, నిత్యం దోమతెరలను వినియోగించుకోవాలని ప్రజలకు తెలిపారు. ఎవరైనా జ్వరాల బారిన పడితే స్థానిక ఆశావర్కర్‌ను సంప్రదించి సమీపంలోని పీహెచ్‌సీకు తరలి రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఎం.ఎల్.హెచ్.పీ జయభారతి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసిన డీఈవో

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



శ్రీ నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన ఉన్నత శిక్షణా శిబిరం(హిందీ)లో ఉపాధ్యాయలను ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి మాట్లాడారు. ఈ మేరకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ శిబిరంలో మండల విద్యా శాఖాధికారి ఎస్.సమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, నాగరాజ శేఖర్, రిసోర్స్ పర్సన్స్, 4 మండలాల హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీలో ఎన్నో ఏళ్లుగా బూరద రోడ్లతో ఇబ్బందులు పడుతున్న గ్రామప్రజలకు సీసీ రోడ్ల నిర్మాణంతో విముక్తి కలుగుతుంది. తీవ్ర ఇబ్బందులు పడి రోడ్లపై బురద కారణంగా వర్షాకాలం కనీసం బయటకు రావడానికి కూడా ఇబ్బందులు పడే ప్రజలకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషితో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రామలు జరిగి పలు సీసీ రోడ్ల నిర్మాణం జరిగిన విషయం కూడా విధితమే, కాగా మరల బూర్గంపహదిడ్ గ్రామ పంచాయతీలో మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం కొరకు రూ.50లక్షలు మంజూరు కాగా ఆ రోడ్లకు చెందిన 8వ వార్డులో గల సీసీ రోడ్డుకు మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ సిరిపురం స్వప్న కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, వార్డు మెంబర్లు తోకల సుమతి, సొకత్ అలి, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తోకల సతీష్, గ్రామస్తులు నర్సింహారావు, నడికొప్పుల రాములు, తోకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెదేపా రిలేదీక్షలు

-కాంగ్రెస్,న్యాయవాదుల సంఘీభావం



మధిర,సెప్టెంబర్19(ప్రభాతవార్త) మాజీ ముఖ్యమంత్రి తెదేపా జాతీయఅధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్రవ్యాప్త నిరసనల్లో భాగంగా స్థానిక తహశీల్దార్‌కార్యాలయం ఎదుట రిలేదీక్షలను మంగళవారం చేపట్టింది. ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం ఈదీక్షలను ప్రారంభించి మాట్లాడుతూ, రాజకీయకుట్రలతో ప్రతిపక్షపార్టీకి చెందిన మాజీ సిఎంను ఎపిప్రభుత్వం,సిఎం జగన్ అక్రమకేసులను బనాయించి అరెస్ట్‌చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. అవినీతికి తావులేకుండా ప్రజాసంక్షేమం కోసం పనిచేసిన చంద్రబాబుపై జగన్‌ప్రభుత్వం అనుసరిస్తున్న కుట్రకోణం, రాజ్యాంగవ్యవస్థలను తప్పుదోవ పట్టిస్తూ చట్టాన్ని గుప్పిట్లోపెట్టుకుని వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయమన్నారు. ఈచర్యలను రాష్ట్రంలో దేశంలో,ప్రపంచ వ్యాప్తంగా ఖండిస్తూ ప్రజలు నిరసనలతో మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా సంఘీభావం ప్రకటిస్తూనే, మరోపక్క మద్దతుగా నిలుస్తున్న ఐటి ఉద్యోగులపై కేసులు నమోదుచేస్తున్నదని వాసిరెడ్డి విమర్శించారు. చంద్రబాబు నిర్దోషిగా ప్రజలముందుకు వస్తారని, ప్రజాస్వామ్య పద్దతుల్లో నిరసనలు చేపట్టనున్నామన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు సూరంశెట్టికిషోర్ నాయకత్వంలో శిబిరానికి వచ్చి సంఘీభావం ప్రకటించారు. అలాగే మధిర బార్‌అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు సంఘీభావం ప్రకటించారు. ఈకార్యక్రమంలో పార్టీకి చెందిన మండల, పట్టణబాధ్యులు,రాష్ట్రనాయకులు పాల్గొన్నారు.

# నిర్వాసితులను బెదిరించి డబ్బులు జమ చేయడం సరికాదు

- రైతులతో కలెక్టర్ చర్చించి భూమి ధర నిర్ణయించాలి-తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు



బోనకల్, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త) నాగపూర్ అమరావతి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలని అందుకు రైతులతో జిల్లా కలెక్టర్ చర్చించి ధర నిర్ణయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు నిర్వాసితుల ఉద్యమ కన్వీనర్ తక్కెళ్లపాటి భద్రయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో నాగపూర్ అమరావతి గ్రీన్‌ఫీల్డు జాతీయ రహదారి భూ నిర్వాసితుల సమావేశంలో రాంబాబు, భద్రయ్యలు మాట్లాడారు. రెవెన్యూ అధికారులు రైతులతట చర్చలు జరిపి రైతులను సానుకూలంగా ఒప్పించాలి కాని రైతులను బలవంతం చేయడం కోర్టులో డబ్బులు డిపాజిట్ చేస్తామని, కోర్టులో నుంచి డబ్బులు తీసుకోవడం బహు కష్టమని అని బెదిరించి ఎకౌంట్, పాస్ పుస్తకాలు నకలను వసూలు చేయడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్ ధర నిర్ణయించాల్సి ఉంటుందని అలా కాకుండా గ్రామానికి ఒక్కో ధర చెప్పి రైతులను మోసం చేయడం జరుగుతుందన్నారు.






## న్యాయమైన తమ సమస్యలు పరిష్కరించాలి



మధిర,సెప్టెంబర్19(ప్రభాతవార్త) అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్‌చేయాలని సిఐటియు,ఎఐటియుసి సంఘాల రాష్ట్ర జెఎసి పిలుపులో భాగంగా మంగళవారం అంగన్‌వాడీలు తహశీల్దార్‌కార్యాలయం ఎదుట దీక్ష అనంతరం తెలంగాణతల్లివిగ్రహం వద్ద కళ్ళకుగంతలు కట్టుకుని నిరసన వ్యక్తంచేసారు. ఈసందర్భంగా మధిర డివిజన్ ప్రాజెక్టు నాయకురాలు చావావద్ద మాట్లాడుతూ ఎన్నోఏళ్ళుగా పనిచేస్తున్న తమకు కనీసవేతనాన్ని అమలుచేయడం లేదని, అదనపుపనికి అదనపువేతనాన్ని ఇవ్వడం లేదన్నారు. తమను పర్మినెంట్ చేయాలని,కనీసవేతనాన్ని రూ. 26వేలకు పెంచాలని గడిచిన 9రోజులుగా నిరసన దీక్షలను సమ్మెను కొనసాగిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదనవ్యక్తంచేసారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలంనర్సింహారావు, టౌన్‌కన్వీనర్ పడకంటిమురళి, వడ్రానపుమధు,అంగన్‌వాడీ టీచర్లు,మినీవర్కర్లు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో కొలువుదీరిన గణనాథులు



చింతకాని, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త) : నాగులవంచ గ్రామంలోని శ్రీ గజగిరిలక్ష్మీ నర్సింహాస్వామి, కోదండ రామాలయంలో జరిగిన వినాయక చవితి వినాయకుని పూజలలో పీటలపై విగ్రహ దాత కూచిపూడి శ్రీనివాసరావు స్వప్న దంపతులు అంబటి రాజేంద్రప్రసాద్ శ్రీలక్ష్మి దంపతులు కూర్చున్నారు. పూజారి గోపి కృష్ణమాచార్యులు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పులి హోర ప్రసాదాన్ని అందించారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, ఆత్మా డైరెక్టర్ అంబటి వెంకటి, దేవాలయ కమిటీ చైర్మన్ సామినేని బాబురావు, నెల్లూరు రమేష్, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షులు సిలివేరు సైదులు, బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యాక్షులు మద్దినేని వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు వంకాయలపాటి గోపాలరావు, చల్లా పురుషోత్తం, సామినేని అప్పారావు, తోటకూరి నాగేశ్వరరావు (చిన్న), తోటకూర వెంకటనర్సయ్య, అంబటి సైదేశ్వరరావు, ఎల్లంపల్లి సతీష్, వేష్ప మంగపతిరావు, ఆలస్యం నర్సయ్య, రొయ్యల వెంకటనర్సయ్య, పోవాల రాంబాబు, అంబటి లచ్చయ్య, తోటకూరి పుల్లారావు, కిరణ్, తిరుమలాపురం అంబటి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ పీహెచ్‌సీను సందర్శించిన జిల్లా టిబి నిర్మూలన అధికారి



తల్లాడ, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త) తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఖమ్మం జిల్లా టిబి నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు మంగళవారం సందర్శించారు. ఆయుష్మాన్ భవ్ కార్యక్రమంలో భాగంగా పిహెచ్‌సిలో ప్రజలందరికీ టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, వైద్యులు డాక్టర్ రత్నమనోహర్ అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం బిల్లుపాడు, మిట్టపల్లి హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లను సందర్శించి, ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను డాక్టర్ రేష్మాను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ భాస్కర్, టీబీ నోడల్ పర్సన్ కొత్తా పెద్ద పుల్లయ్య, టిబి వ్యాధి చికిత్స సూపర్‌వైజర్ వై. సురేష్, టిబి ల్యాబ్ సూపర్‌వైజర్ ఆర్. సంజీవ్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పి తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి సెంట్రల్ డివైడర్ పనులు పరిశీలించిన చైర్మన్



సత్తుపల్లి, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త): సత్తుపల్లి మున్సిపాలిటీలో యువ నాయకుడు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో శరవేగంగా నడుస్తున్న అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. మున్సిపాలిటీలోని ప్రధాన రహదారిలో సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ పలువురిని ఆకట్టుకుంది. దీనిలో భాగంగా మెయిన్ రోడ్డు హనమాన్ నగర్ దగ్గర నుండి ప్లైవోవర్ నుండి సాయి బాలాజీ పంక్షన్ హాల్ వరకు మరియు వేంసూరు రోడ్డులోని బస్టాండ్ ఔట్ గేట్ దగ్గరి నుండి ఎన్టీఆర్ కాలనీ వరకు సెంట్రల్ డివైడర్ విత్ లైటింగ్ ఏర్పాటు పనులను చైర్మన్ మహేష్ పరిశీలించారు. ఆయనతో పాటు కమిషనర్ కె. సుజాత, సురేష్, పర్వతనేని వేణు, కోట రాజ్ కుమార్; మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నా భర్త మరణానికి కారకులపై చర్య తీసుకోండి

## నాకు న్యాయం చేయండి: స్వప్న



అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 19, (ప్రభాతవార్త) తన భర్త బూరుగు శ్రీనివాస్ (35) అలియాస్ లక్ష్మయ్య మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలంటూ మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామానికి చెందిన బూరుగు స్వప్న మంగళవారంస్థానిక పోలీసుకు పిర్యాదు చేశారు. ఈ సంఘటనపై ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 14 వ తారీఖునఓ గొడవ విషయమై అధికారపార్టీకి చెం దిన ఓ నాయకుడు పంచాయతీ పేరుతో పిలిపించాడని, తన మాట విననందుకు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాడని, దీంతో తన భర్త మనోవేదనకు గురయ్యాడని తెలిపింది. 18 వ తారీఖునస్థానిక రైతు పొలంలో మందు కొట్టటానికి వెళ్ళి అక్కడే కుప్పకూలి మృతి నాచెందాడని, తన భర్త మృతికిఅధికారపార్టీ నాయకుడే కారకుడంటూ ఆయన ఇంటిముందు మృతదేహాన్ని ఉంచి తనకు న్యాయం చేయాలంటూకుటుంబ సభ్యుల తో కలిసి డిమాండ్ చేయగా, కొత్తగూడెం సిఐలు కరుణా కర్, రమేష్ లు, చంద్రుగొండ ఎస్సై రవి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు నచ్చచెప్పి, న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వటంతోమృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. బాధితురాలి పిర్యాదుపైగ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజయ్య తెలియజేశారు.




# ప్రగతి మైదానం పనులపై విచారణ జరిపించాలి

**బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం, సెప్టెంబర్19, (ప్రభాతవార్త): అభివృద్ధి పేరుతో కొత్తగూడెం నియోజకవర్గంలోమ కోట్ల రూపాయల ని ధులు పక్కదారి పడుతున్నాయని, అందుకు ప్రగతి మైదానంలో జరుగుతున్న పనులే నిదర్శనమని, వీటిపై విచారణ జరిపించాలని బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సింథటిక్ ట్రాక్ పేరుతో కొన్ని నెలలుగా ఇక్కడ పనులు జరుగుతున్నాయన్నారు. ఉదయం, సాయంత్రం వాకర్స్, క్రీడాకారులతో కళకళలాడే ప్రగతి మైదానం రూపు రేఖలు లేకుండా పోయిందన్నారు. మున్సిపాలిటీ గ్రౌండ్ ఉండాలనే ఉద్దేశంతఓ ఏర్పాటు చేసిన ప్రగతి



మైదానంలో పనుల పేరుతో గుంతలు తవ్వారని అన్నారు. గ్రౌండ్ చుట్టూ నాసిరకం మెటీరియల్ వాడుతూ పనులు లోపభూయిష్టంగా చేస్తున్నారని అన్నారు. పనులకు కేటాయించిన నిధులపై ప్రశ్నించే వారు లేరనే ఉద్దేశంతో అడ్డగోలుగా బిల్లులు డ్రా చేస్తున్నారని ఆరోపించారు. ఈ తతంగంపై కలెక్టర్, అధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారుల గంధం మల్లిఖార్జున్, పట్టణాధ్యక్షులు వంగా రవిశంకర్, సందెలా సందీప్, తాటిపాముల హరికృష్ణ, పాల్గొన్నారు.

## ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫన ఇన్ భద్ర, సారపాక వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంజనీర్స్ డేని ప్రతి సంవత్సరం లాగానే జరుపుకున్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్యని గుర్తుచేసుకుని, వారి సేవలను కొనియాడారు. సమాజానికి ఇంజనీర్స్ యొక్క ప్రాముఖ్యతను, వారి సేవలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి, ఇంజనీరింగ్ విభాగం ఇంఛార్జి రవి కుమార్ విచ్చేసారు. ఈ కార్యక్రమం ప్రస్తుత రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్ దాస్, సెక్రెటరీ కేవీఎస్ గోవిందరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరినారాయణ, రాంబాబు, భాస్కరరావు, సాయిరాం, చాంద్ బాషా, విజయ్‌కుమార్, కాదర్, సౌరబ్ ముఖర్జీ, బసప్ప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని మట్టి విగ్రహాలు పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర, సారపాక వారి ఆధ్వర్యంలో పర్యావరణ కాలుష్య నివారణలో భాగంగా రోటరీ వారు వినాయకుని మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. దీనికి గాను వారు ఐటీసీ కాలనీ, సారపాకలోని రెండు స్టాల్ ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి విచ్చేసారు. శుక్రవారం జరిగిన సమావేశంలో గత సంవత్సరంలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు ఐటీసీ రోటరీ క్లబ్ ఇన్ భద్ర, సారపాక వారు స్కాలర్‌షిప్స్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రస్తుత రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయంత్‌కుమార్ దాస్, సెక్రెటరీ కేవీఎస్ గోవిందరావు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమంత ప్రఫుల్, శివరాం కృష్ణన్, నాగ మల్లేశ్వరరావు, బసప్ప రమేష్, సత్యనారాయణ, మహేష్ రెడ్డి, దిలీప్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత పోరాటానికి ఫలితం

కొత్తగూడెం, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త)

ఏండ్ల నుంచి చేస్తున్న ఎమ్మెల్సీ కవిత చేస్తున్న మహిళ బిల్లుపై పోరాటం ఫలించిందని కొత్తగూడెం ఏరియా వైస్‌ప్రెసిడెంట్ ఎండి.రజాక్ అన్నారు. కొత్తగూడెంలోని జిఎం కార్యాలయం వద్ద మహిళా ఉద్యోగులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. కల్వకుంట్ల కవిత పోరాటం ఇన్నిరోజులకు ఫలించిదన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్, చిరంజీవి, రమాకాంత్, సంజ్ వినిల్, మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ సిబ్బంది సమ్మెకు ఏవీఎస్పీ మద్దతు

చర్ల ప్రభాతవార్త:

తొమ్మిది రోజులుగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఆ సంఘం రాష్ట్ర నాయకులు పాండు హేమ చందర్, నూప నాగేశ్వరరావు, శ్రీను తదితరులు చర్ల అంబేద్కర్ సెంటర్‌లో గల అంగన్వాడీ సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా పాండు హేమచంద్ర మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు ఏవీఎస్పీతో పాటు ఇతర ఆదివాసీ సంఘాల మద్దతును కూడా కూడగడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు పాలెం నాగమణి, ఎం.విజయశీల, ప్రాజెక్టు కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## మండపాల్లో కొలువుదీరిన గణనాథులు

**-దుమ్ముగూడెం మండలంలో అనేక గ్రామాల్లో పూజలు అందుకుంటున్న గణనాథుడు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలో సోమవారం అనేక గ్రామాలలోని వినాయక మండపాల్లో గణనాదుడు కొలువుదీరాడు. దుమ్ముగూడెం మండలంలోని అనేక గ్రామాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసి వేదమంత్రోచ్ఛరణల నడుమ గణనాథుడిని ఊరేగింపుగా గ్రామాల్లో పురవీధుల్లో తిప్పి మండపాల్లో కొలువుదీరాడు. ఈ సందర్భంగా భక్తులు వినాయక విగ్రహాలకు పూజలునిర్వహించారు. వినాయక వ్రత సంకల్పాన్ని పురోహితులు భక్తులకు వివరించారు. అనేకమంది భక్తులు, యువకులు, మహిళలు మండపాల వద్ద గణనాథుడికి పూజలు నిర్వహించారు.

## పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ చెల్లించాలి

**-దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయం ముందు ధర్నా**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తునికాకు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐఎం పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయం వద్ద మంగళవారం తునికాకు కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. బట్టిగూడెం గ్రామానికి చెందిన తునికాకు కార్మికులకు బోనస్‌లు అందలేదని, 2016 నుండి 2021 వరకు సుమారు 60 మంది తునికాకు కార్మికులకు బోనస్‌లు అందలేదని సీపీయం పార్టీ జిల్లా నాయకుడు మర్మం చంద్రయ్య ఆరోపించారు. తునికాకు కార్మికులకు బోనస్‌లు అందజేయకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈస ందర్భంగా అటవీ రేంజ్ కార్యాలయ సిబ్బంది వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొర్సా చిలకమ్మ, మడకం లక్ష్మీ, ప్రభాకర్, సరియం ముత్యాలక్క, కొర్సా లక్ష్మయ్య, కల్లూరి ఎర్రయ్య, కుంజా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం పోలీసులు, సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో గణనాధుడికి పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వినాయక చవితిని పురస్కరించుకుని దుమ్ముగూడెం పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ ఆవరణలో వినాయకుడి మండపాన్ని ఏర్పాటు చేసి గణనాథుడికి పూజలు నిర్వహించారు. దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ పలువురి సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా దుమ్ముగూడెం పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఓటర్ నమోదుపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ వై.మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఇంటర్‌మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఓటర్ నమోదుపై మంగళవారం అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకొని ఓటును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. గ్రామాల్లో యువతకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో ముత్యాలరావు, కార్యదర్శి సందీప్, పలువురు అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల నివరధిక సమ్మె

**టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ సంఘీభావం**

కొత్తగూడెం, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త)



తెలంగాణ అంగన్‌వాడీ టీచర్సు, హెల్పర్సు జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటీయూ, ఏఐటియూసీ ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక సమ్మెకు టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ సంఘీభావం తెలిపారు మంగళవారం ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఈ సమ్మెకు కాంగ్రెస్ తరుపున తమ మద్దతు ఉంటుందన్నారు. స్వరాష్ట్రం ఏర్పాడ్డాక బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదోపిడి ఎక్కువ అయిందన్నారు. ఉద్యోగులు, శ్రామికులు కనీస హక్కుల కోసం పోరాడం చేయాల్సి వస్తుందన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు అమలు చేయాలన్నారు. వీరికి కాంగ్రెస్ అండగా ఉంటుందని, అధికారంలో వచ్చేది తామేనని అన్నారు. అన్ని వర్గాలకు మేలు చేసేది కాంగ్రెస్ మాత్రేమనని అన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, మండలధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడు దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**ఎమ్మెల్యే వనమా**

**మూడోసారి కేసిఆర్ సిఎం**

**కావడం ఖాయం,**

**గణేష్ టెంపుల్‌లో తొలిపూజ చేసి**

**దీవెనలు అందుకున్న ఎమ్మెల్యే**



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 19, ప్రభాత వార్త*

విఘ్నేశ్వరుడి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆకాక్షించారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ టెంపుల్‌లో తొలిపూజ చేసి దీవెనలు అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి దయతో ముఖ్యమంత్రి కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. దేవాలయ చైర్మన్ తాటిపల్లి శంకర్‌బాబు, ఇఓ సులోచన, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, నాయకులు మసూద్, రావి రాంబాబు, మాదా శ్రీరాములు, డైరెక్టర్ బాలాజీ నాయక్, బ్యాండ్ దుర్గా, క్లాసిక్ రమణ, నాగేందర్, నగేష్, నాయకులు, కార్యకర్తలు, ఆలయ పూజారులు, స్థానికులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు ఆమోదం గర్వకారణం

*కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*



చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలపడం మహిళా లోకానికి గర్వ కారణమని బిజేపి లక్ష్మీదేవిపల్లి జిల్లా కార్యాలయంలో మంగళవారం సంబరాలు చేసుకున్నారు. బిజేపి మాజీ అధ్యక్షులు భైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. ప్రధాన నరేందర్ మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యాసీతారాం నాయక్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, బిజపి అధికారి ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు, మాలోతు గాంధీ, మహిళా నాయకురాళ్లు మహాలక్ష్మ, రమాదేవి, నాగమణి, నీల, నవీన, సంపత్, సతీష్ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ సమీపంలో ఉన్న గోదావరి నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను దుమ్ముగూడెం పోలీసులు స్వాధీన పట్టుకుని దుమ్ముగూడెం తహసిల్దార్‌కు స్వాధీన పరిచారు. సోమవారం రాత్రి దుమ్ముగూడెం ఎస్సై గణేష్ తన సిబ్బందితో తూరుబాక గ్రామం వైపు పెట్రోలింగ్ చేస్తుండగా సీతారాంపురం గ్రామశివారులో ఇసుకతో వెళ్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని అనుమతి పత్రాలు చూపించాలని అడగగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించి మంగళవారం దుమ్ముగూడెం తహసిల్దార్ స్వాధీన పరిచారు. సీతారాంపురం గ్రామానికి చెందిన మోతుకూరి శ్రీకాంత్ ట్రాక్టర్‌యజమాని సీతారాంపురం గ్రామానికి చెందిన మోత్కూరి శ్రీకాంత్‌కు చెందినదిగా పోలీసులు గుర్తించారు.

## ఎమర్జెన్సీ కేసుల విషయంలో నిర్లక్ష్యం తగదు

**-ఏవీఎస్‌పీ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం పీహెచ్‌సీకు వస్తున్న ఎమర్జెన్సీ కేసుల విషయంపై సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర ఆరోపించారు. సోమవారం రాత్రి ఆసుపత్రికు వచ్చిన ఎమర్జెన్సీ కేసులు వస్తే వైద్యసిబ్బంది ఆయాతో ట్రీట్‌మెంట్ నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. 24 గంటలు నడిచే వైద్యశాలలో సిబ్బంది స్థానికంగా ఉండి రోగులకు వైద్యసేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

**-ఆసుపత్రికి వచ్చే రోగులకు 24 గంటలు వైద్యం**

**-డా.పుల్లారెడ్డి**

దుమ్ముగూడెం పీహెచ్‌సీకు వచ్చే రోగులకు 24 గంటలు వైద్యసేవలు అందిస్తున్నామని దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో ఏకకాలంలో రెండు రోడ్డు ప్రమాద బాదితులు ఆసుపత్రికి వచ్చిన సమయంలో స్టాఫ్ నర్స్ ఎమర్జెన్సీ రూంలో వైద్యం అందిస్తుండగా ఆ సమయంలో ఏవీఎస్‌పీ నాయకుడు వార్డులోకి వచ్చారని, ఎమర్జెన్సీ రూంలో ఉన్న స్టాఫ్ నర్సును గమనించకుండా వార్డులో స్టాఫ్ ఎవ్వరూ లేరని వీడియోలు తీసుకున్నారని, తరువాత స్టాఫ్ నర్స్ వచ్చి ఏవీఎస్‌పీ నాయకుడితో వచ్చిన పాపకు గాయం పరిశీలించి చిన్న గాయం ఉన్నందున ఆయమ్మతో గాయాన్ని క్లీన్ చేయించిందని వైద్యాధికారి తెలిపారు. సాధ్యమైనంత వరకు పని ఒత్తిడి ఉన్నా ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని చిన్న చిన్న పొరపాట్లు జరిగితే తన దృష్టికి తీసుకు రావాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీ కార్డులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**త్రిపుర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ**

**అధ్యక్షులు ఆశిష్ కుమార్ సహా**

**మరో రెండు నెలల్లో కాంగ్రెస్**

**ప్రభుత్వం**

**ప్రజలకు కార్డులను వివరించాలి**

**టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 19, ప్రభాత వార్త*

హైదారబాద్‌లో జరిగిన విజయభేరి సభలో ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రజలను ద్దేశించి 6 గ్యారంటీ కార్డుల వివరాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని త్రిపుర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆశిష్ కుమార్ సహా అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతి నగర్ పంచాయతీలో టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఏర్పాటు చేసి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ ఆరు గ్యారంటీ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే అమలు చేస్తోందని, ఈ విషయం నియోజకవర్గంలోని ప్రజలకు విరించాలన్నారు. నిత్యం కాంగ్రెస్ కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏమి చేయబోతుందో తెలిపాలని, అదేవిధంగా బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు, అమలు కాని హామీలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బి.బ్లాక్ ప్రతినిధి రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లిఖార్జునరావు, లక్ష్మీదేవిపల్లి మండలాధ్యక్షులు సకినాల వెంకటేశ్వరురావు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండలాధ్యక్షులు అంతోటిపాల్, కొత్తగూడెం పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షులు జెలీల్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు చారి, లక్ష్మీదేవి పల్లి మండల బిసిసెల్ నాయకులు పంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, కొత్తగూడెం మైనార్టీ అధ్యక్షురాలు జరీనా, చుంచుపల్లి ఎస్‌సి సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, గడ్డగుట్ట నరేష్, మాలోత్ లక్ష్మణ్ చంద్రకళ, పాల్వంచ లీగల్ సెల్ నాయకుల కరుణాకర్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు చంద్‌పాషా, సోషల్‌మీడియా కోఆర్డినేటర్ షఫీ, కలిపాక సత్యనారాయణ, పట్టణ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## పాదెం వీరయ్యను కలిసిన గద్దల రమేష్

*పాల్వంచ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*



భద్రాద్రి కొత్తగూడెం డిసిసి అధ్యక్షులు ఎమ్మెలేనయ పొదెం వీరయ్యని పాల్వంచ మండలాధ్యక్షులు, సర్పంచ్ గద్దల రమేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. క్యాంపు కార్యాలయంలో పొదెం వీరయ్యను కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా నమ్ముకున్న పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలకు త్వరలోనే న్యాయం జరిగేలా గ్రామ కమిటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## గణేష్ మండపంలో హనుమాన్ చాలీసా పఠనం

*పాల్వంచ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*



వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం మంగళవారం సాముహిక హనుమాన్ చాలీస పఠనం నిర్వహించారు. అనంతరం డ్రా తీసి ఒక భక్తురాలికి చీర చేసినట్టు ఉత్సవ కమిటీ అద్యక్షులు చలవాది ప్రకాశ్ బచ్చుశ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మి, పసుమర్తి మౌనిక, నిర్మల, సుమ, వాసవి, కంటాల భారతి, మంజుల, కొప్పారపు సునీత, హిమజ, ఉమ, కల్యాణి, శమంతకమణి, ఇందిర, అశ్విని, తేజ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవ

*ఇల్లందు, సెప్టెంబర్19, ప్రభాత వార్త*




స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ఒడ్డుగూడెం పంచాయతీలో మంగళవారం నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి మల్లేష్ ఈ కార్యక్రమం నిర్వహించారు.

## సెల్‌ఫోన్లు అందజేత

*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*



వివిధ ప్రాంతాల్లో సెల్‌పోన్లు పోగోట్టుకున్న వ్యక్తులు వారి మొబైల్స్‌ను పోలీసులు మంగళవారం అందజేశారు. నిమ్మశెట్టి రాజ్‌కుమార్, కుశాల్ జైన్ అనే వ్యక్తులు తమ మోబైల్స్‌ను ఒకరు రైల్వే స్టేషన్‌లో, మరొకరు రోడ్డుపై పోగొట్టుకన్నారు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి వారికి మొబైల్స్ అందించినట్టు పోలీసులు తెలిపారు.

# నవరాత్రుల శోభ

- కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు
- మణుగూరులో ఘనంగా ప్రారంభమైన వినాయక నవరాత్రులు
- అత్యంత భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి పూజలు
- వినాయకునికి ప్రభుత్వవిప్ రేగా ప్రత్యేక పూజలు



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్19 :** మండలంలో వినాయకచవితి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతిసందులోను లంబోదరులు చలువపందిళ్లలో కొలువుదీరారు. దీంతో వినాయక నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. మణుగూరు మండలం, పట్టణంలోని అన్ని గ్రామాలు వినాయకచవితి పండుగశోభతో కళకళలాడుతున్నాయి. అన్నిగ్రామాల్లో ప్రజలు చలువపందిళ్లలో కొలువుదీరిన బొజ్జగణపయ్యలను దర్శించుకొని అత్యంతభక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రీవిఘ్నేశ్వరునికి అత్యంత ఇష్టమైన ఉండ్రాళ్లు, కుడుములు తయారుచేసి భక్తజనం నైవేద్యంగా పెట్టారు. నవరాత్రుల కోసం ఉత్సవకమిటీల



నిర్వాహకులు మండపాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. మండపాలను విద్యుత్ వెలుగులు, క్లాత్ డెకరేషన్లతో అందంగా అలంకరించుకున్నారు. ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు డీఎస్పీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు ఏరియా బంగ్లాస్ ఏరియాలోని పీసీవోఏ క్లబ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో విఘ్నేశ్వరునికి ఏరియా జీఎం దుర్గం రామచందర్ కుటుంబసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నవరాత్రుల సందర్భంగా పలు సాంస్కృక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవకమిటీల నిర్వాహకులు తెలిపారు.



## గోరంత భక్తితో పూజించినా కొండంత అనుగ్రహాన్ని వర్షించే ఆకాశమంత దేవుడు గణపతి

**-గణనాధుడి సేవలో ఐటిడీఏ పీవో ప్రతీక్‌జైన్ దంపతులు**

**భద్రాచలం ప్రభాతవార్త:** తొలి పూజలు అందుకొని వినాయకుడు విగ్నాలను తొలగించే దేవుడు విజయాలను ప్రసాదించే దైవం వినాయకుడుని వక్రతుండం ఓంకారానికి ప్రతీక అని, సూర్ప కర్ణుడు అంటే చేటల వంటి చెవులు ఉన్న వాడు అని అర్థం, కోరిన శ్రద్ధతో వింటున్న వాడని లంబోదరుడు అంటే తన పొట్టలో పెట్టుకొని కాపాడుకునేవాడని భావమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం ఐటీడీఏ కార్యాలయం ఉద్యోగులు నివాసం ఉంటున్న సముదాయాలలో విజయ్ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన వినాయక భక్తి మండలి కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందువులలో మొట్టమొదటి పండుగ వినాయక చవితి అని, మనం ప్రతి రోజు ఇంట్లో పూజా కార్యక్రమాలు చేసిన మొట్టమొదటిగా విఘ్నేశ్వరుని పూజిస్తామని, అలాగే ఏ పూజా కార్యక్రమం చేసిన మొదటిగా విగ్నేశ్వరుని పూజించిన తర్వాతనే పూజలు చేస్తామని ఆయన అన్నారు. మనకు ఎన్ని కృష్టాలు వచ్చినా ముందుగా దేవుని ప్రార్థిస్తామని, అటువంటి దేవుడు విగ్నేశ్వరుడని గోరంత భక్తితో పూజించిన కొండంత అనుగ్రహాన్ని వర్షించే ఆకాశమంత దేవుడు గణపతి అని ఆయన అన్నారు. ఐటీడీఏ భద్రాచలం ఉద్యోగులు నివాసం ఉంటున్న ఈ ప్రదేశంలో వినాయకుని ప్రతిష్టల కార్యక్రమంలో నేను పాలుపంచుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని, ఎటువంటి పూజా కార్యక్రమాలు చేసిన నేను తప్పకుండా పాల్గొంటానని, అందుకు ఈ పండుగ వాతావరణంలో నా కుటుంబ సభ్యుతో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఎటుఇవంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న నాకు సంప్రదించవచ్చని, తప్పకుండా అందరికీ సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, జేడీఎం హరికృష్ణ, కమిటీ సభ్యులు స్వరూప, విజయకుమారి, విజయలక్ష్మి, కళావతి, సంతోషి, సీతమ్మ, విజయలక్ష్మీ, లతా భవాని తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**

**భద్రాచలం ప్రభాతవార్త:** ఐటీడీఏ కార్యాలయంలో నివాసం ఉంటున్న గృహాల సముదాయంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం వినాయక భక్తిమండలి పూజా కార్యక్రమంలో పాల్గొన ఐటీడీఏ కార్యాలయంలోని సముదాయాలను ఆయన పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ కార్యాలయం సముదాయాలు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, అలాగే చిన్న పిల్లలకు ఆటవీడుపుగా గతంలో ఏర్పాటు చేసిన ఆట స్థలాలను మెరుగుపరచాలని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న క్వార్టర్‌లో విద్యార్థులకు విద్యకు సంబంధించిన అవసరమయ్యే లైబ్రరీ ఏర్పాటు చేయాలని, అలాగే ఐటీడీఏ కార్యాలయం పైన ఉన్న నిర్మాణం చేపట్టి అసంపూర్తి ఉన్న దానిని తుదిమెరుగులు దిద్ది కార్యాలయం అవసరాలకు కొరకు ఉపయోగించుకునే విధంగా ఏర్పాటు చేయాలని, ప్రతి ఆట స్థలమును సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ముందుగా ఐటీడీఏ పరిసరాలను శుభ్రం చేయించాలని ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాశ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం



- ప్రతిపల్లెలో గ్యారంటీ పథకాలపై ప్రచారం నిర్వహించాలి
- ప్రతిఒక్కరూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- పినపాక నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్19 :** ప్రజాశ్రేయస్సే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని, ప్రతిపల్లెలో కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలపై ప్రచారం నిర్వహించాలని డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. ఆయన మంగళవారం హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలపై పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తొలుత 6గ్యారెంటీ పథకాల కరపత్రాన్ని కాంగ్రెస్ గ్యారంటీ కార్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్క కార్యకర్త గ్యారంటీ పథకాలను ప్రతిగ్రామానికి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అందరూ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. రాష్ట్రం



ఇచ్చిన, తెచ్చిన పార్టీ కాంగ్రెస్సే అన్నారు. కాంగ్రెస్‌పార్టీ వలనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని, జిల్లాలో 5నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుస్తుందన్నారు. సమన్వయంతో నాయకులు, కార్యకర్తలు గ్యారంటీ పథకాలను ప్రతిఇంటికి తీసుకెళ్లి వివరించి కాంగ్రెస్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, టీపీసీసీ సభ్యులు చందా సంతోష్‌కుమార్, తాళ్లూరి చక్రవర్తిశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, పోలెబోయిన శ్రీవాణి, బట్టా విజయ్‌గాంధీ, మహ్మద్‌ఖాన్, కొర్సా ఆనంద్, పీరినాకి నవీన్, అన్నిమండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉంది

**-కోనేరు సత్యనారాయణ (చిన్ని)**



**కొత్తగూడెం ప్రభాతవార్త:** మంగళవారం కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌లో చేరినటువంటి కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ.. త్వరగా బీఆర్ఎస్ పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యంగా జిల్లా



అభివృద్ధికి అదే విధంగా కొత్తగూడెం అభివృద్ధి కోసం తాను బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రమైనటువంటి కొత్తగూడెం, పాల్వంచ పట్టణాన్ని కలిపి కార్పొరేషన్‌గా చేయాలని చెప్పి కేటీఆర్ కోరడం జరిగింది. అదేవిధంగా అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బైపాస్ రోడ్డు నిర్మాణాకికి 80 కోట్లు కేటాయించవలసిందిగా కోరారు.

# మారుమూల గ్రామాలలో సెల్ సిగ్నల్ టవర్‌లు ఏర్పాటు

**-జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల**

**కొత్తగూడెం ప్రభాతవార్త:**
బిఎస్ఎన్ఎల్ ద్వారా జిల్లాలో సెల్ సిగ్నల్ కవరేజ్ లేని 32 గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ 4జి సెల్ టవర్‌లను నిర్మించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నెట్ వర్క్‌లేని గ్రామాల్లో సెల్ టవర్ల నిర్మాణంపై బిఎస్ఎన్ఎల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సెల్ టవర్ల నిర్మాణానికి గుర్తించిన గ్రామాల నుండి 2 గుంటల భూమి టవర్స్ నిర్మించుటకు



కేటాయింపు చేయాలని బిఎస్ఎన్ఎల్ అధికారులు జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగింది. నేటి రోజుల్లో సెల్, అంతర్జాల సేవలు ప్రజలకు చాలా అవసరమని, ప్రభుత్వ సేవలు పొందేందుకు ప్రాధాన్యత బట్టి టవర్ల నిర్మాణానికి భూ కేటాయింపు చేస్తామని చెప్పారు. జిల్లాలో 26 గ్రామాలలో రెవెన్యూ అధీనంలోని గ్రామం నుండి 2 గంఉటల భూమిని కేటాయించడం జరుగుతుందని చెప్పారు. 6 గ్రామాలు వ్యవసాయ శాఖ పరిధిలో ఉండడం వలన వ్యవసాయ అధికారులతో మాట్లాడి త్వరలో భూమి కేటాయింపు అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్ఓ రవీంద్రనాథ్, బిఎస్ఎన్ఎల్ డీజీఎం నవీన, ఏజీఎం శ్రీనివాసరావు, ఎస్‌డీఈ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# దక్షిణాది రాష్ట్రంలోని మహిళలకు అతిపెద్ద పథకాలు

**సోనియా ఆరుపాయింట్ల పథకాన్ని అమలు చేస్తాం**

**శివాయిగూడెంలో ఆరు హామీ కార్డుల పంపిణ**

**తెలంగాణాలో అధికారం హస్తగతం**

**జార్ఖండ్ ఎఐసిసి ఇన్‌చార్జ్ అవినాష్‌పాండేజీ**

**రఘునాథపాలెం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ః**
రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ హైదరాబాదులో జరిగిన సిడబ్లుసి సమావేశం అనంతరం తుక్కగూడ బహిరంగ సభలో ప్రకటించిన ఆరు హామీ కార్డుల పంపిణీ దక్షిణాది రాష్ట్రంలోని మహిళల అతిపెద్ద పథకాలని జార్ఖండ్ ఎఐసిసి ఇన్‌చార్జ్, సిడబ్లుసి సభ్యులు అవినాష్‌పాండేజీ అన్నారు. రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో సోనియాగాంధీ హామీ ఇచ్చి ప్రకటించిన ఆరుపాయింట్ల పథకాన్ని అమలు చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని హస్తగతం చేసుకుంటుదని వంద రోజుల్లోనే ఈ సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు ,పిసిసి సభ్యులు మహ్మద్‌జావీద్ తోపాటు సర్పంచ్‌లు ఎంపిటీసీలు, జిల్లా మండలపార్టీ అనుబంద సంఘాల బాద్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి



**-వెంటనే వారిని పర్మినెంట్ చేయాలి**

**-నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్**

**-ఖమ్మం అర్బన్‌లో సమ్మెకు సంఘీభావం**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలని కోరారు. కనీస వేతనంగా రూ. 26వేలు చెల్లించి ఉద్యోగ భద్రత, ఈఎస్ఐతో పాటు పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర విడాలని హెచ్చరించారు. ఐసిడిఎస్‌కు సంబంధం లేని పనుల నుండి మినహాయించి పని ఒత్తిడి నుండి తగ్గించాలని డిమాండ్ చేశారు.
రిటైర్మెంట్ టీచర్లకు 10 లక్షలు, హెల్పర్లకు 5 లక్షలు చెల్లించానలి డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల తర్వాత అంగన్వాడీ ఉద్యోగులు వాలంటీర రిటైర్మెంట్ కోరితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షలు చెల్లించాలని కోరారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని, అంతేకాకుండా పక్కా భవనాలను అన్ని రకాల మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అంగన్వాడీల పక్షాన పోరాడుతుందని, కాంగ్రెస్ పార్టీ వారికి ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**-ఐఎఫ్‌టియు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వెల మంది అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు, వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారు ఎక్కువమంది ఉఆన్నరు. గత 48 సంవత్సరాలుగా ఐసిడిస్‌లో పని చేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఆయన వీరికి కనీస వేతనం పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత చట్టబద్ధత సౌకర్యాం రాష్ట్ర ప్రభుత్వం నేటికి కల్పించలేదని భారత కార్మిక సంఘాల సమైఖ్య(ఐఎఫ్‌టియు) ఖమ్మం జిల్లా కార్యదర్శి జి.రామయ్య అన్నారు. మంగళవారం స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ రంగంలో పని చేస్తున్నటువంటి కార్మికులకు




కనీసం వారి సమస్యలను పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవడం చాలా దుర్మార్గమని, వెంటనే అంగన్వాడీ టీచర్స్ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల ఐఎఫ్‌టియు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్టఐయు ఖమ్మం ఏరియా కార్యదర్శి కోయ్యల శ్రీనివాస్, అధ్యక్షులు కంకణల శ్రీను, పేరబోయిన వెంకన్న, గురువయ్య, నారాయణ, రమేష్, ములక లవల్లి లక్ష్మీనారాయణ, జలగం, రమేష్ పాల్గొన్నారు.






# అన్నదానంను ప్రారంభించిన ఆర్‌జేసీ కృష్ణ

**ఖమ్మం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ః**
స్దానిక బైపాస్ రోడ్ ప్రాంతంలోని తారకరామా ఆటో నగర్ శ్రీ కాని పాక విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానంకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్‌బిఐటీ ఆర్జేసీ విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సామాజిక కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా చేపడుతున్న తారకరామ ఆటో నగర్ కో ఆపరేటీవ్ సొసైటీ వారిని కూడా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న, కృష్ణ, ఉత్సవ కమిటీ బాధ్యులు మహంకాళి, మల్లికార్జునరావు, కేసుగాని రవి, గంగవరపు శ్రీనివాసరావు, భాస్కర్, కృష్ణమూర్తి, చారి, మహేష్ యాదవ్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి నెట్‌బాల్‌లో సత్తాచాటిన న్యూవిజన్ విద్యార్థి

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ః**
రాష్ట్ర స్దాయి నెట్‌బాల్ పోటీలలో తమ కళాశాల విద్యార్థి ఎ క్రిస్టోరెక్స్ (ఇంటర్ ప్రథమ సంవత్సరం) ఉత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలిచి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు న్యూవిజన్ కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి తెలిపారు. ఈ నెల 9న నిర్మల్‌లో జరిగిన 6వ రాష్ట్రస్దాయి నెట్ బాల్ సీనియర్ మీట్‌లో ఖమ్మం జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించిన ఎ క్రిస్టోరెక్స్ ఉత్తమ ప్రతిభతో రాష్ట్ర జట్టులో స్దానం సంపాదించినట్లు తెలిపారు. చదువుతో పాటు విద్యలో రాణిస్తున్న విద్యార్థినీ న్యూవిజన్ విద్యాసంస్థల అధినేత సీహెచ్ జీకె ప్రసాద్ అభినందించారు.



# ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడతా

**కార్పొరేషన్ సాధించడమే లక్ష్యం**

**పులిపాటికి పురస్కారం**

**ప్రభాతవార్త ః ఖమ్మం – సెప్టెంబర్ 19,**
ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడతానని, కార్పొరేషన్ సాధించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ అన్నారు. వాసవీ భవన్ లకడీకపూల్ లో



జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు కార్పోరేషన్ కోసం అన్నీ రాజకీయ పార్టీలు కలిసి విన్నవించామని తనవంతు సహాయసహకారాలు అందిస్తున్న పులిపాటికి చిరుసత్కారం శాలువతో సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మెమెంటో ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గోళ్ల రాధాకృష్ణ, గుమ్మడివల్లి శ్రీనివాస్, సిద్దంశెట్టి శ్రీకాంత్, మాశెట్టి వరప్రసాద్, వెల్లంపల్లి వెంకటసుబ్బారావు, కంకిమళ్ల మృత్యుంజయ గుప్త, కొదుమూరి భద్రయ్య, కూర శ్రీనివాస్‌రావు, కొదుమూరి జగన్నాథం అభినందించారు




## దీర్ఘకాలిక వ్యాధులపై ప్రజలకు అవగాహన

*అశ్వాపురం, సెప్టెంబర్19, ప్రభాతవార్త.*



మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం అంటువ్యాధులు కాని దీర్ఘకాలిక వ్యాధులపై మండల వైద్యాధికారిణి డాక్టర్ సంకీర్తన ప్రజలకు అవగాహన కల్పించారు. బిపి, షుగర్ మరియు క్యాన్సర్ రోగాల లక్షణాలను తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అవగాహన సదస్సుకు హాజరైన ప్రజలకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కాంతమ్మ, పిహెచ్ఎన్ పుష్పావతి, హెచ్వి రాజమ్మ ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసిన అంగన్‌వాడీ టీచర్లు

*అశ్వాపురం, సెప్టెంబర్19, ప్రభాతవార్త.*



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం తొమ్మిదిరోజులుగా సమ్మెచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు సోమవారం వినాయకచవితి రోజు సమ్మెకు మద్దతు ప్రకటించాలని కోరుతూ మండల ప్రజాప్రతినిధులకు, పాత్రికేయులకు వినతిపత్రాలు అందజేశారు. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీల నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. మండల ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసే కార్యక్రమంలో భాగంగా మల్లెలమడుగు సర్పంచ్, ఉపసర్పంచ్ కోడి కృష్ణవేణి, చావా వీరరాఘవులుకు మల్లెలమడుగు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు రెడ్డి అరుణ, నాగమణి, సాహితి, దీప్తి వినతిపత్రం అందజేశారు.

## వాడవాడలా కొలువైన గణనాధులు

*అశ్వాపురం, సెప్టెంబర్19, ప్రభాతవార్త.*

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని అన్నిగ్రామాల వాడవాడలో గణనాథుడు కొలువు దీరినాడు. సోమవారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. పిన్నలు, పెద్దలు ఎంతో భక్తిశ్రద్ధలతో వినాయకుడి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. వినాయక మండపాల వద్ద నవరాత్రులు నిర్వహించేందుకు ఉత్సవకమిటీల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. అశ్వాపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా చాంబర్ ఆఫ కామర్స్ ఆధ్వర్యంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో ఎస్సై సురేష్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బచ్చు స్వరాజ్యరావు, కె రవీందర్‌రెడ్డి, రేపాక వెంకటరమణ, కె సందీప్, కందుల కృష్ణార్జునరావు, సనీల్, సత్యనారాయణ, కొండ్ల సత్యం, జి లక్ష్మీనారాయణ భక్తులు పాల్గొన్నారు.



## మట్టివిగ్రహాల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్19 :*



మణుగూరు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. అందరూ పర్యావరణ హితానికి దోహదపడేలా మట్టి గణనాథులను పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శేష్‌కుమార్, నాగరత్నమణి, విశ్వనాధగుప్త, బండారు నర్సింహారావు, దారా నర్సింహారావు, సముద్రాల కృష్ణమూర్తి, కొల్లూరి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20, 21న మండల స్థాయి క్రీడా ఎంపికలు

**- మణుగూరు ఎంఈవో వీరాస్వామి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్19 :*



ఈ నెల 20, 21న మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు మండలస్థాయి క్రీడా ఎంపికలు నిర్వహించనున్నట్లు మణుగూరు ఎంఈవో వి.వీరాస్వామి తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరు కోఎడ్యుకేషన్ హైస్కూలులో ప్రధానోపాధ్యాయురాలు జి.నాగశ్రీతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మండలస్థాయి క్రీడా ఎంపికల ప్రారంభ కార్యక్రమానికి ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరవుతారన్నారు. ఈ మండలస్థాయి క్రీడల్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## ఆయుష్మాన్‌భవ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్19 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం ఆయుష్మాన్‌భవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీబీపై అవగాహన కల్పించారు. న్యూట్రీషియన్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, రాంప్రసాద్, రమాదేవి, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్19 :*

మణుగూరు పట్టణంలో మంగళవారం టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమఅరెస్టును నిరసిస్తూ అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్ నుంచి సురక్షాబస్టాండు వరకు అక్కడి నుంచి తిరిగి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, నందమూరి, నారా చంద్రబాబు నాయుడు అభిమానులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## డీవైసీఎంవోను కలిసిన ఏఐటీయూసీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్19 :*



సింగరేణి సంస్థ మణుగూరుఏరియా ఆస్పత్రి డీవైసీఎంవో డాక్టరన మేరీకుమారిని మంగళవారం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. ఇటీవల 14వ మహాసభల్లో ఎన్నికైన నూతన కమిటీని డీవైసీఎంవోకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల నాగరాజు, నంబూరి శ్రీనివాసరావు, సందీప్‌కుమార్, శ్రీనివాసరావు, పద్మావతి, రామారావు, గడ్డం రవికుమార్, మధుకుమార్, విద్యాశాలి, సుధారాణి, బానోత్ రామారావు, ఉషారాణి, నాగజ్యోతి, పవన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరునమోదుపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్19 :*



మణుగూరు పట్టణంలోని శ్రీవిద్య డిగ్రీకళాశాల నందు ఓటరునమోదుపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి ఓటరునమోదుపై అవగాహన కల్పించారు. తప్పనిసరిగా 18సంవత్సరాలు వయస్సు కలిగిన యువత ఓటరునమోదు చేయించుకోవాలన్నారు. అనంతరం ఓటరునమోదు, వినియోగంపై తహశీల్దార్ రాఘవరెడ్డి రచించి నటించిన లఘుచిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్ సమ్మెకు చందా సంతోష్ మద్దతు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ(సీఐటీయు-ఏఐటీయుసీ) చేస్తున్న నిరవధిక సమ్మెకు టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్ సంఘీభావం తెలిపి, మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందా సంతోషన మాట్లాడుతూ.. గత 9 రోజులుగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ చేస్తున్న నిరవధిక సమ్మెకు పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున తమ మద్దతు ఉంటుందని, కేసీఆర్ ప్రభుత్వం వీరి సమస్యలను తీర్చకపోతే కాంగ్రెస్ పార్టీ వీరికి అండగా ఉంటుందని, రేపు అధికారంలోకి వచ్చే కాంగ్రెస్ పార్టీ అని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేది కాంగ్రెస్ పార్టీ అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు తాళ్లూరి చంద్రశేఖర్ చక్రవర్తి, బి బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, ఐఎన్‌టీయుసీ నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి, బూర్గంపహాడ్ పట్టణ అధ్యక్షులు మందా నాగరాజు, పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ షాపులో అగ్నిప్రమాదం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దఆర్లగూడెం గ్రామంలో ఉన్న రామకృష్ణ ఫెర్టిలైజర్స్ షాపు సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంబవించి సుమారు రూ.8లక్షలు విలువ గల పురుగుమందులు దగ్ధం అయ్యాయి. సోమవారం రాత్రి అకస్మాత్తుగా ఫెర్టిలైజర్ షాపులో మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల ప్రజలు మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లనే ప్రమాదం సంబవించినట్లు స్థానికులు భావిస్తున్నారు.

# విద్య, వైద్యం, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి : గుమ్మడి

*గుండాల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :*

విద్య, వైద్యం, నిరుద్యోగ సమస్యలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారుని తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని ఇల్లందు, మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య, పివైఎల్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ అజయ్‌లు అన్నారు. మండల పరిధిలోని కాచనపల్లి గ్రామంలో సోమవారం ఇల్లెందు డివిజన్ 8వ మహాసభలకు పివైఎల్ జెండాను ఈసం కృష్ణ ఎగరవేసి అమరులకు ఘణంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం జరిగిన మహాసభకు దరావత్ దేవా, ఈసం కృష్ణలు అధ్యక్షత వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిధిలుగా ఇల్లందు మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య, పివైఎల్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ అజయ్‌లు పాల్గొని మాట్లాడుతూ విద్య, వైద్యం, నిరుద్యోగ తదితర సమస్యలను పరిస్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఈ తప్పుడు విధానాలపై



ప్రగతిశీల యువకులు చైతన్య వంతులై పోరాటాలకు స్దింకావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే నీళ్ళు, నిధులు, నియామకాలు ఉంటాయన్న ప్రజలకు రాష్ట్రంలో నిరాశ ఎదురైందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలు వచ్చాయంటే సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆశచూపి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రెండు పర్యాయాలు కేసీఆర్‌ను గెలిపించారని ఇక తన మాయలో ప్రజలు పడరని జోస్యం చెప్పారు. ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని దళిత బంధు, బిసి బంధు పథకాలు తమ పార్టీ కార్యకర్తలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. పాలకులు అవలంభిస్తున్న ద్వంద విధానాలపై ఎన్ని నిర్భంధాలు ఎదురైనా రాజీలేని పోరాటాలకు సిద్దంకావాలని పిలుపునిచ్చారు. అనంతరం 15 మందితో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసారు. మండల అధ్యక్షులుగా ధరావాత్ దేవా, కార్యదర్శిగా సనప కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఇల్లెందు డివిజన్ నాయకులు నాయిని రాజు, జిల్లా నాయకులు ఈసం శంకర్, బొర్ర వెంకన్న, పూనెం కుమార్, కొమరం శాంతయ్య, అజ్మీరా బిచ్చా, జర్పుల సుందర్, తెల్లం రాజు, కల్తి రామన్న, పూనెం మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి : గుమ్మడి

*గుండాల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :*

అంగన్వాడీ టీచర్ల, హెల్పర్లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఇల్లెందు మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్ల వద్దకు మంగళవారం వెళ్ళి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మడి మాట్లాడుతూ మీరు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని లేనియెడల ఉద్యమాలు ఉధృతం చేయాలని అన్నారు. మీరు చేస్తున్న ఉద్యమాలకు మా పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని కనీస వేతన చట్టం ప్రకారం టీచర్లకు, హెల్పర్లకు వేతనాలు అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వారిని ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీలు సమ్మెనోటీస్‌లో పేర్కొన్న అంశాలన్నీ సాధించేంత వరకు పోరాటాలు ఆపవద్దని అండగా నిలుస్తామన్నారు. ఎన్నికల ముందు కేసీఆర్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉండరని అందర్నీ రెగ్యులర్ చేస్తామని చెప్పి మాట తప్పడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది గోవర్ధన్, నాయిని రాజు, శర్మ, ఈసం శంకర్, కొమరం శాంతయ్య, వాంకుడోత్ అజయ్, జగన్, మ్గయ్య, సింగన్న, వూకె సుశాల, కౌసల్య, ధనమ్మ, పద్మ కళావతి తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు సంవత్సర బొగ్గు ఉత్పత్తి పై సమీక్ష



*ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త19:*

ఇల్లందు సింగరేణి ఏరియాకు సంబంధించి 2024–25 సంవత్సరానికిగాను చేయాల్సిన బొగ్గు ఉత్పత్తిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం వైసీఓఏ క్లబ్ నందు జీఎం జాన్ ఆనంద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో సీపీసీ జీఎం జక్కుల రమేష్, సర్వే జీఎంకే రవి, క్యాలీటీ జీఎం నారాయణరావు ఇతర కార్పొరేట్ అధికారులు పాల్గొన్నారు. నిర్ధేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరేందుకు అనుసరించాల్సిన వ్యూహాలనువారితో చర్చించారు. అనంతరం నూతన జేకే ఉపరిత గని పరిశీలించారు. ఇక్కడ పనులను త్వరితగతిన పూర్తి చేసి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అధికారలు మల్లారపు మల్లయ్య, శ్రీనివాసు, శ్యామ్‌సుందర్, దిలీప్ కుమార్, గిరిధరరావు, బొల్లం వెంకటేశ్వరరావు, ప్రహ్లాద్, బాలజీనాయుడు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన గణేష్ నవరాత్రులు

*ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త19:*



పట్టణం, మండలంలో గణేస్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగ ప్రారంభమయ్యాయి. వాడ, వాడన, ప్రతి గల్లీలో స్దానిక యువత, పెద్దలు కలిసి గణపయ్యాను ప్రతిష్టించారు. కులమతాలకు అతీంగ తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగ నిర్వహించుకునేందుకు భక్త కమిటీ ఏర్పాట్లు చేసుకుంది. ఇదిఇలా ఉండగ ఎమ్మెల్యే హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన గణనాధులను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లందు నియోజవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని వేడుకున్నారు.

## పట్టణంలో ఎనిమిది బస్‌షేల్టర్స్ ఏర్పాటు



*ఇల్లందు,అర్బన్,పెప్టెంబర్, ప్రబాతవార్త19*

ప్రయాణికుల సౌకర్యర్థం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా చోరవతో పట్టణంలో ఎనిమిది బస్ షేల్టర్స్ ఏర్పాటు చేయన్నుట్లు మున్సిపల్ చైర్మన్‌దమ్మాలపాటీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు పట్టణంలో జరుగుతున్న బస్‌షేల్టర్ నిర్మాణ పనులను అయన పరిశీలించారు. వర్షాకాలం, ఎండాకాలంల్లో వివిధ ప్రాంతాలకు వెళ్ళు ప్రయాణికులు సరైన షేల్లటర్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నట్లు కల్టెకర్ దృష్టికి తీసుకోని వెళ్ళగా నిర్మాణంకు అనుమతి ఇచ్చిందన్నారు. ఈ పనులను పరిశీలించే సమయంలో అయన వెంట వార్డు కౌన్సిలర్లు ఉన్నారు.

## ఏర్సియర్స్ బకాయిపై ఆదాయపు పన్ను మిహాయించాలలి : ఇఫ్టూ

*ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త19:*

11వ వేజ్‌బోర్డుకు సంబంధించిన 23 నెలల ఏరియర్స్ బకాయి చెల్లింపు విషయంలో సింగరేణి యజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి చెల్లింపుఆలస్యం చేస్తుందని ఇఫ్టూ అనుబంధ జీఎల్‌బికేఎస్ ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య ఆరోపించారు. మంగళవారి కార్యాలయంలో బ్రాంచి కార్యాదర్శిబయ్యు వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కార్మికులకకు చెల్లించే ఏరియర్స్ బకాయిపై ఆదాయపు పన్నుమినహాయించాలని డిమాండ్ చేశారు. సంస్థకు వచ్చి లాభాల్లో 35శాతం వాట కార్మికుల అందించాలన్నారు. ఇప్పటికే ప్రకటించిన లాభాల వాట చెల్లింపువిషయంలో ఆలస్యం చేయగా ఇఫ్టూ నుంచి ఆందోళనక పిలుపునిచ్చామన్నారు. దీంతో వెనిక్కి తగ్గిన యమాజన్యం ఈ నెల 21 లాబాల వాట చెల్లించేందుకు అంగీకరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ రాసుద్దీన్, లక్ష్మినారయణ, రాంసింగ్, రవి, లింగయ్య తదిరులు పాల్గొన్నారు.




## మండపాల్లో కొలువైన గణనాధులు



*గుండాల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :*

మండలంలో గ్రామాల్లో, వీధుల్లో వినాయక చవితి సందర్భంగా మండపాల్లో సోమవారం గణనాధులు కొలువైనారు. నవరాత్రులను పునస్కరించుకొని మండల కేంద్రంలో రామాలయం వద్దమండపంలో విగ్రహదాత కొంతం రాములు, ఉమ దంపతులు పూజలో పాల్గొన్నారు. వేద పండితులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని మండపంలో ప్రతిష్టించారు. అనంతరం వినాయకుడిని పూజించడంవల్లఫలించే ప్రత్యేకతను భక్తులకు వివరించారు. ఈ సంవత్సరంలో ప్రజలకు ఆయురారోగ్యాలతో జీవించే విధంగా చూడాలని వర్షాలు సంమృద్దిగా కురిసి పంటలు పండాలని విద్యార్థులు విద్యలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్ని వర్గాలకు మంచి జరగాలని పూజలు చేసారు. మండలంలోని గ్రామగ్రామాన గణపతి మండపాలను భక్తులు ప్రత్యేకంగా అలంకరించి అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు వేగంగా పూర్తి చేయాలి :ఎమ్మెల్యే



*ఇల్లందు,అర్బన్ సెప్టెంబర్ ప్రబాతవార్త19:*

పట్టణంలోని జగదాంబ పెంటర్ సమీపంలోని అంబజార్‌కు వెళ్ళు ప్రధాన రహదారి కింద ఉన్న 12 అంగుళాల మిషన్ భగీరథ మంజీనీటి పైప్‌లైన్‌సోమవారం సాయంత్రం ధ్వంసమైంది. దీంతో అప్రాంతంతో పాటు, అంబజార్ రోడ్డు మార్గం మొత్తం నీటిమయమైంది. ధ్వంసమైన పైప్‌లైన్ నుంచి నీళ్ళుపాంగిపోర్లి సమీపంలోఎని దుకాణాల్లోకి సైతం చేరటంతో వ్యాపారస్తులు ఒకింత ఆందోళనకు గుర్యయారు. దాదాపుగా 10 మీటర్ల దూరం వరకు పైప్‌లైన్ ధ్వంసమైంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హరిప్రియ సంఘటన స్థలానికి చేరుకోని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిషీన్ భగీరథ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి వేగవంతంగ పైప్‌లైన్ మరమ్మతులు చేయాలని ఆదేశించారు. దాదాపుగ పట్టణంతో పాటు మండలం, ఇతర మండలాలకు సైతం ఇదే ప్రధాన పైప్‌లైన్ కావటంతో ప్రజలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని దీని దృష్ట్యా పనులు వేగంగా పూర్తి చేయాలనిసూచించారు.




# బస్టాండ్ గతి ఇంతేనా .... ? మోకాళ్ల లోతు గోతులే ... ?

## బస్సు ఎక్కడానికి ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

దమ్మపేట ఏజెన్సీ, ప్రభాతవార్త: మండల పరిధిలోని మందలపల్లి బస్టాండ్ ప్రాంగణమంతా మోకాళ్లలోతు గోతులతో భయానక వాతవరణంలో దర్శనమిస్తుంది. వర్షం వస్తే బస్టాండ్ లోపలంతా కురవడంతో పాటు స్లాబ్‌పై పెచ్చులు ఊడి పడుతున్నాయి. దీంతో ప్రయాణికులు బస్టాండ్‌లో బస్సు వచ్చేంత వరకు కూర్చోవాలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కూర్చుకుంటున్నారు.

నిత్యం ఈ బస్టాండ్‌కు అన్ని డిపోలనుండి బస్సులు వస్తుంటాయి. కానీ బస్టాండ్ ప్రాంగణమంతా గోతులు మరియు బురదమయంగా తయారు కావడంతో ప్రధాన


రహదారి వద్దే ప్రయాణికులు బస్సు ఎక్కుతున్నారు. ద్విచక్రవాహనదారులు బస్టాండ్‌లోనికి రావాలన్నా భయపడుతున్నారు. ఆర్టీసీ ఎండిగా సజ్జనార్ బాధ్యతలు చేపట్టిననాటి నుండి ఆర్టీసీబస్సులలో ప్రయాణీలు ప్రయాణించే విధంగా తగు చర్యలు చేపట్టారు. దీంతో పాటు ఆర్టీసీ బస్టాండ్‌కు మరమ్మతులు చేపట్టినట్లయితే ప్రయాణికులు సురక్షితంగా ప్రయాణించగలరని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. లాభాల బాటలో ఆర్టీసీ నడుస్తున్నా కానీ, మందలపల్లి బస్టాండ్ స్థితి గతులను మార్చేవిధంగా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే ఈ బస్టాండ్‌ను కళ్యాణ మండపాలుగా మారిస్తే ఆర్టీసీకి మరింత ఆధాయం చేకూరుతుందని పలువురు తమ తమ అభిప్రాయాన్ని వక్తం చేస్తున్నారు.

# కొలువుదీరిన గణనాధులు-భక్తి శ్రద్ధలతో చవితి వేడుకలు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వివిధ రూపాలలో గణ నాదులు కొలువుదీరారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రధాన సెంటర్‌లో లక్ష్మీగణపతి ఆలయం వద్ద తొలిరోజు పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి, గాంధీబొమ్మసెంటర్, పాత ఆంధ్రాబ్యాంక్ వీధి, ఖమ్మం రోడ్ తదితర ప్రాంతాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వివిధ రకాల దేవుని ప్రతిమలతో విగ్రహాలను కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు




చేయడం జరిగింది. మండల వ్యాప్తంగా మండపాల వద్ద వినాయక చవితి పురస్కరించుకొని వివిధ రూపాలలో గణ నాదులు కొలువుదీరారు. స్వామివార్లకు భక్తులు విశేష పూజలు జరిపి చవితి వేడుకలను నిర్వహించారు.

ఆకట్టుకున్న గణనాధుడు: పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని అశ్వారావుపేట పట్టణంలో ఓ భక్తుడు తన గృహంలో ఏర్పాటు చేసిన గణనాధుడు భక్తులకు ఆకట్టుకున్నాడు. పట్టణంలోని జీవమణి హాస్పిటల్ రోడ్‌లోల వెల్‌టెక్స్ దుకాణ దారుడు శ్రీనివాసరావు నల్ల మట్టి, కొబ్బరి పీచు, ఊక, గోని సంచులు, ఆవు పేడతో గణనాధున్ని తయారు చేసి తనదైన ముద్రవేసుకున్నాడు. మట్టితో తయారు చేసిన గణనాధుడి వెనుకాల పుట్టవలే ఆకారం ఉండే విధంగా తయారు ఏసి పాములను, మొలకెత్తే విత్తనాలను పుట్టపై జల్లి సహజ సిద్ధంగా తయారు చేశాడు. సహజసిద్ధంగా తయారు చేసిన గణనాధున్ని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపారు.

## ఆశాలకు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

దమ్మపేట, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):



ఆశా కార్యకర్తలకు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని సిఐటి యు అనుబంధ ఆశా వర్కర్‌ల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు పారితోషకం రూ.18వేలు ఇవ్వాలని, గతంలో పోల్చుకుంటే పనిభారం అధికంగా పెరిగిందని పారితోషకంతో పాటు పారితోషకాలు లేని అనేక అదనపు పనులను ప్రభుత్వం ఆశాలతో చేయిస్తుందని వాపోయారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం పెంచి ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశాలకు సంక్షేమ పథకాలు అన్ని వర్తింప చేయాలని కోరారు. మా యొక్క సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 25వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు సమ్మె నోటీసును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సునీత, శారద, వెంకట రమణ, మణి, లక్ష్మి, రాధ, సుజాత, విమల, ధనలక్ష్మి, ఇందిర, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా కాషాయ ధ్వజం

దమ్మపేట, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):



రామదండు హిందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటింటా కాషాయ ధ్వజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం మండలంలోని మందలపల్లి ఎస్సీ కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ముష్టిబండ సమీప రంగనాథ స్వామి ఆశ్రమ గురూజీ ప్రారంభించారు. కాగా సభ్యులు ఇంటింటికి తిరుగుతూ హనుమాన్ చాలీసాతో నగర సంకీర్తన ద్వారా చేపడుతూ కాషాయ ధ్వజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ చాలీసా సభ్యులు హనుమాన్ భక్తులు, రామదండు సభ్యులు పాల్గొన్నారు.

## చెత్తను రోడ్డుపై వేస్తే రూ.3వేల జరిమానా

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):



చెత్తను రోడ్డుపై వేస్తే రూ.3వేలు జరిమానా విధించడం జరుగుత ుందని వినాయకపురం గ్రామ పంచాయతీ ద్వారా దుకాణ దారులకు హెచ్చరికలు జారీ చేశారు. వినాయకపురం గ్రామంలో చికెన్ దుకాణాలు, హోటల్, టి, బేకరి దుకాణ దారులు సమీపంలో ఉన్న డంపింగ్ యార్డులో చెత్త వేయకుండా రోడ్డు మీద వేయడం వలన వాహన దారులు, ప్రజలు, రైతులు తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావున సంబంధిత దుకాణ దారులు తప్పకుండా దుకాణాల ద్వారా వచ్చే వ్యర్ధాలను డంపింగ్‌యార్డులో వేయాలని అలా కాకుండా రోడ్డుపై విచక్షనా రహితంగా పడేస్తే రూ.3వేలు జారీమానా విధించడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా ఎవరైనా చెత్త వేసేటప్పుడు ఫోటో తీసి గ్రామ పంచాయతీకి సమాచారం ఇస్తే వారికి రూ.1000లు బహుమతి ఇస్తామని, వివరాలు గోప్యంగా ఉంచుతామని వినాయకపురం పంచాయతీ వారు ప్రకటించారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

దమ్మపేట, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త



వినాయక చవితి పర్వదిన వేడుకలను మండల వ్యాప్తంగా సోమవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. దమ్మపేటలోని ప్రధాన సెంటర్‌లో, అంకంపాలెం, పార్కెలగండి, పట్వారిగూడెం, గండుగులపల్లి, మల్కారం తదితర గ్రామాలలో గణనాధులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. తాటిసుబ్బన్నగూడెంలో తన స్వగృహంలో శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు వినాయక చవితి వేడుకలను జరిపారు. విఘ్నేశ్వరుని ఆశీర్వాదాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని స్వామివారిని కోరారు. కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ మండలంలోని గోపాలపురం, ప్రకాష్‌నగర్ కాలనీలో జరిగిన గణపతికి పూజలు చేశారు.




## చాంపియన్‌షిప్ సాధించిన ఇమ్మారెస్ విద్యార్థులు



దమ్మపేటరూరల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి కల్చరల్ ఫెస్టివల్ పోటీలలో స్థానిక మండల పరిధిలోని అంకంపాలెంలోని ములకపల్లికి చెందిన ఇమ్మారెస్ విద్యార్థులు పాల్గొని విజయకేతనం ఎగురవేశారు. ఈ నెల 14 ,15 తేదీలలో సిర్పూర్ ఖాగజ్‌నగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొన్నారు. ఓవరాల్ చాంపియన్ షిఫ్ సాధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అంకంపాలెంలో మంగళవారం విద్యార్థులను పలువురు అభినందించారు. ప్రాంతీయ సమన్వయ అధికారి దేవిడ్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులలోనే కాకుండా అంతర్ రాష్ట్రీయ క్రీడలలో కూడా తమ ప్రతిభను కనబరచి ఉన్నంతగా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి కల్చరల్ ఫెస్టివల్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఓవరాల్ చాంపియన్ షిఫ్ సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు ,గ్రామానికి వన్నెతెచ్చారని అభినందించారు. కార్యక్రమంలో స్థానిక జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ కుంజా రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ, మ్యూజిక్ అండ్ ఆర్ట్ టీచర్స్ చైతన్య,శ్రీనివాస్ ,ఉపాధ్యాయ బృందం , అంకంపాలెం యంపిటిసి సోడెం గంగరాజు మహాలక్ష్మి, సర్పంచ్ కాకా భరత్ అనూష, యువజన నాయకులు పైడి సాయికుమార్ విద్యార్థులకు మిఠాయిలు తినిపించి అభినందించారు.

## ఆర్యవైశ్య యువకుడిని పరామర్శించిన జడ్‌పిటిసి



దమ్మపేటరూరల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు తీవ్రగాయాలతో ఖమ్మం ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న పట్టణానికి చెందిన ప్రైవేట్ రేషన్‌షాపు డీలర్ దారా ధర్మేంద్ర ను స్థానిక జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు మంగళవారం ఖమ్మంలో పరామర్శించారు. గత వారం రోజుల క్రితం నాచారంలోని మరొక ప్రైవేట్ రేషన్ దుకాణంలో నిత్యవసరాలు విక్రయించి స్వగ్రామమైన దమ్మపేట కు ద్వి చక్రవాహనంపై తిరిగి వస్తుండగా మార్గమధ్యంలోని ముష్టిబండలో రహదారిపై అడ్డుగా వచ్చిన ఓ వ్యక్తిని తప్పించబోయి ప్రక్కనే ఉన్న కాలువలో పడినట్లు బంధువులు తెలిపారు. తలకు తీవ్ర గాయం కావడంతో రక్తస్రావం జరిగింది. వెంటనే స్థానికుల సమాచారం మేరకు ప్రైవేట్ వాహనంలో ఖమ్మం వైద్యశాలకు తరలించారు. మూడు రోజులపాటు అపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడినట్లు బంధువుల సమాచారం. కాగా రెండు రోజుల నుండి ఉపశమనం పొందడంతో పట్టణానికి చెందిన పలువురు పరామర్శిస్తున్నారు. జీసిసి మేనేజర్ సుగ్గల నరసింహారావు, సిబ్బంది, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు ధర్మేంద్ర త్వరగా కోలుకోవాలని కోరుతున్నారు.

## ఆసుపాకలో జనసేన జెండాదిమ్మె ఆవిష్కరణ

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆసుపాక గ్రామంలో జనసేన పార్టీ జెండా దిమ్మెను సోమవారం ఆవిష్కరించారు. మండల కమిటీ సభ్యులు అంకత సాయి, వీర్నాల ప్రసన్నల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి జనసేన పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి డేగల రామచంద్రరావు హాజరై ఆయన చేతుల మీదుగా జెండా దిమ్మెను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పలువురు పాల్గొన్నారు.

# మండపాలలో కొలువుతీరిన గణనాధులు



**కారేపల్లి, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త) :** గణాలకు అధిపతి అయిన వినాయకుడు జన్మించిన సందర్భంగా 9రోజుల పాటు జరుపుకునే గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలలో కొలువుతీరిన గణనా ధులకు ప్రత్యేక పూజలు సోమవారం ప్రారంభమై య్యాయి. వినాయక చవితి సందర్భం గా తమ పిల్లలకు మంచి విద్యాభ్యాసం సమకూరాలని కోరుతూ ఇండ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. గ్రామాల్లో పోటీలు పడి ప్రతి వార్డులోను కూడా మండపాలు ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించారు. ప్రథమంగా విఘ్నేశ్వరుని పూజించడం వల్ల తాము చేయబోయే పనులలో ఏలాంటి విఘ్నాలు కలగకుండా ఉంటాయని భక్తులు విశ్వసిస్తారు. మండపాల్లో వినాయకుడిని కొలువు దీర్చి ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించిన తర్వాత ఎంతో ఘనంగా గణపయ్యను గంగమ్మ ఒడికి చేరుస్తుంటారు. మండలంలోని మాదారం టౌన్ షిప్, కారేపల్లి, బీసీ కాలనీ, మాణిక్యారం, గుడితండా, గాదెపాడు, ఎర్రబోడు, ముత్యాల గూడెం, చీమలపాడు , గాంధీనగర్ తదితర గ్రామాలతో పాటు మండలంలోని మిగిలిన గ్రామ పంచాయితీలలో వాడ వాడల మండపాలు నిర్మించి గణేష్ విగ్రహాలన కొలువు తీర్చారు. ఈ సందర్భంగా మండపాలలోని గణేష్ విగ్రహాల వద్ద పలువురు దంపతులు పీటలపై కూర్చొని అత్యంత భక్తి శ్రద్దలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మండపాలలోని ఆ గణనాధున్ని అత్యంత భక్తి శ్రద్దలతో కొలుస్తూ ఆట పాటలతో సందడి చేస్తూ ఈ 9రోజులు భక్తి పారవశ్యంతో మునిగిపోతారు. పలు గ్రామాలలో అన్నదానాలు నిర్వహించి ఆ గణనాధుడి ఆశీస్సులు పొందుతున్నారు. గణనాధున్ని అందరూ పూజించడం విశేషంగా చెప్పుకోవచ్చు.

# మిషన్ భగీరధ మంచి నీరు విడుదల చేయండి



**వైరా, సెప్టెంబర్18,(ప్రభాతవార్త):** వైరా మండలం గొల్లెనపాడు బిసి కాలనీలో మూడు నెలల నుండి గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, గ్రామ పంపు ఆపరేటర్ ధోరణిలో బిసి కాలనీ వాసులకు త్రాగునీరు అందించడం లేదని, ప్రజలు, మూగజీవాలు త్రాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు బావుల దగ్గరకి, బోర్ల దగ్గరకి అలాగే వాటర్ కొనుక్కొని త్రాగుతూ శుద్ధి చేయని నీళ్ళు త్రాగుతూ అనేక రోగాలకు గురవుతున్నారని, గ్రామపంచాయతీ అధికారిని ఎన్నిసార్లు కలిసి అడిగినను నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించి మాకు త్రాగునీరు అందించాలని వైరా స్థానిక ఎంపిడివోకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, పట్టణ కార్యదర్శి గారపాటి అశోక్, గొల్లెనపాడు శాఖ కార్యదర్శి ఆళ్ళ రాంబాబు, వెంపటి సత్యం, పెడకంటి ఉదయ్, వెంపటి పెదరాజు, గాజులపురపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

............

# 6 గ్యారెంటీ కార్డు బ్రోచర్‌ని ఆవిష్కరించిన పువ్వాళ్ళ



**వైరా, సెప్టెంబర్18,(ప్రభాతవార్త):** వైరా మండలం గన్నవరం గ్రామంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, శీలం సీతారావమ్మ దంపతుల ఆధ్వర్యంలో సోనియాగాంధీ 6 గ్యారంటీలు ప్రకటించిన వివరాలు ఇంటింటా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి ఒక్కటై రాష్ట్రాన్ని నిలువు దోపిడి చేస్తున్నారని, ప్రజల కలను సాకారం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, అది గ్రహించిన కాంగ్రెస్ పార్టీ అనరగ నాయకులు తెలంగాణకు వచ్చి హామీలు ఇచ్చారని అన్నారు. సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాలోతు రాందాస్‌నాయక్, రాయల నాగేశ్వరరావు, బానోలు బాలాజినాయక్, బానోతు విజయబాయి, పాలకుర్తి నాగేశ్వరరావు, దాసరి దానియేలు, మద్దినేని రమేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వైరా సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా వైరాలో ర్యాలీ




**వైరా, సెప్టెంబర్18,(ప్రభాతవార్త):** వైరాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ జైలు నుంచి విడుదల చేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ర్యాలీలో తెలుగుదేశం పార్టీ జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాధం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు రాందాస్‌నాయక్ తెలుగుదేశం సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ జనసేన పార్టీ నాయకులు చంద్రబాబు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమని విమర్శించారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి జగన్‌కు తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన చంద్రబాబునాయుడిని దుర్మార్గంగా అరెస్ట్ చేయడం బాధాకరమని అన్నారు. చంద్రబాబునాయుడుకి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలకడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రాజకీయ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# మంత్రి కెటిఆర్‌ను కలిసిన మదన్‌లాల్

**వైరా, సెప్టెంబర్18,(ప్రభాతవార్త):** మంత్రి కెటిఆర్‌ను వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ హైదరాబాద్‌లో మంత్రి అజయ్‌కుమార్‌తో పాటు కలిశారు. కొత్తగూడెం జిల్లానుంచి భారీ సంఖ్యలో బిజెపి, కాంగ్రెస్, వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు హైదరాబాద్‌లో కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వైరా బిఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ వీరితో పాటు కెటిఆర్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.






# ఎస్పైను కలిసిన బాధిత కానిస్టేబుల్



**కారేపల్లి, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త) :** చీమలపాడులో జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో విధి నిర్వహణలో ఉన్న సమయంలో గాయపడి కాలు కోల్పోయి, కృత్రిమ కాలు అమర్చిన కానిస్టేబుల్ నవీన్‌ను మంగళవారం కారేపల్లి పోలీస్ స్టేషన్ నందు ఎస్పై పుష్పాల రామరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పై రామారావు కానిస్టేబుల్ నవీన్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పోలీస్ సిబ్బంది కూడా నవీన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తమ తోటి కానిస్టేబుల్ తమ ముందుకు తిగిరి వచ్చినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# చంద్రబాబుకు బెయిల్ రావాలని పూజలు



**కారేపల్లి, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త) :** ఏపీ మాజీ సీఎం ఎన్ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ ఆయనకు వెంటనే బెయిల్ రావాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ మండల టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమతల్లి దేవాలయంలో జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాసాని లక్ష్మీనారాయణ, ఎండి యాకూబ్, కంచి రమేష్, దుగ్గంపూడి కొండలరావు, అలెం వెంకటేశ్వర్లు, బి ముఖర్జీ, గంగరబోయిన శ్రీనివాసరావు, చెరుకూరి రామారావు, సాయిన్ని సైదయ్య, రామకృష్ణ, డి సక్రుముప్పారపు వెంకటేశ్వర్లు, కొత్త తిరపయ్య, కోటాచారి, పోలూరి రామారావు, దూలిపళ్ళ భాస్కరరావు, నరేష్, జి నరేష్, డి వెంకటేశ్వర్లు, టి వెంకటేశ్వర్లుఉ, మంగిలాల్, వద్దె అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మమ్మకు బీఆర్ఎస్ నేతల నివాళి

**కారేపల్లి, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త) :**



మండల పరిధిలోని ఉమ్మడి మానిక్యారం గ్రామ పంచాయితీ ఎంపీటీసీ శివరాత్రి పార్వతి తల్లి మహ లక్ష్మమ్మ సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం వద్దెర గంపు వెళ్ళి మహ లక్ష్మమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాలులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ కారేపల్లి మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాళోత్ శకుంతల, కిషోర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, ఉన్నం వీరేందర్, నాయకులు అజ్మీరా వీరన్న, అడపా పుల్లారావు, బత్తుల శ్రీనివాసరావు, శివరాత్రి అచ్చయ్య, కారేపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ వైస్ చైర్మన్ దారవత్ మంగిలాల్, సర్పంచ్లు బానోత్ కుమార్, మాలోత్ కిషోర్, కురసం సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ మర్స కట్ల రోశయ్య, స్థానిక నాయకులు తదతరులు పాల్గొన్నారు.

# పేదరికమే గీటురాయిగా పనిచేస్తున్న కేసీఆర్‌కు మీ దీవెనలు ఉండాలి

## - ఎన్నికల లబ్ధి తప్ప ప్రజల మీద అభిమానం లేని పార్టీ కాంగ్రెస్: సండ్ర

పెనుబల్లి, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని, ఇందులో భాగంగానే రైతులకు ఋణమాఫీ చేపట్టిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కొర్లగూడెం సొసైటీ పరిధిలోని వంద మంది రైతులకు రైతు ఋణమాఫీ కార్యక్రమంలో భాగంగా రూ. 75 లక్షల ఋణమాఫీ పత్రాలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జిల్లా డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి రైతులకు అందజేసి, మంజూరు చేసిన ఋణాలను పంపిణీ చేశారు. చెప్పినట్లు గానే ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల ఋణమాఫీ ప్రక్రియ చేపట్టారని, నెలాఖరు వరకు జరగనున్న ఈ ప్రక్రియలో మిగతా రైతులకు ఋణమాఫీ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ దేశాన్ని 50 ఏళ్ళు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలు గుర్తుకు రాలేదని, ఇప్పుడు అధికారమిస్తే ఆరు గ్యారంటీ



స్కీమలతో మీ జీవితాలు మారుస్తామంటూ తప్పుడు వాగ్దానాలతో మన మధ్యకు వస్తున్నారని, వారు చెప్పే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ప్రస్తుతం వారు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఏ ఒక్క రాష్ట్రంలోనైనా అమలవుతున్నాయా..? అని తెలిపారు. ఈ మధ్య కాలంలోనే తప్పుడు వాగ్దానాలతో అధికారం దక్కించుకున్న కర్ణాటక రాష్ట్రం ప్రజలు విద్యుత్ కోతలతో ధర్నాలు చేస్తున్నారని, అధికారమిచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీ స్కీమ్‌లు అమలుచేస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ విభజించు పాలించు అనే విధంగా ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ తప్పుడు వాగ్దానాలు చేస్తూ రాజకీయం చేస్తున్నారని, ఎన్నిలప్పుడు వచ్చే పోయే నాయకులను కాకుండా ఎల్లవేళలా మీలో ఉండే నాయకులనే మీరు దీవించా లన్నారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ చిత్తశుద్ధితో రాజకీయ తారతమ్యం లేకుండా పేదరికమే గీటురాయిగా పనిచేస్తున్న కేసీఆర్‌కు మీ దీవెనలు ఉండాలని తెలిపారు. డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆధ్వర్యంలో 800 మంది విద్యార్థులకు డిసిసిబి బ్యాంక్‌ల ద్వారా ఋణాలు అందించారని, మూడు వేల కోట్లతో డిసిసిబి బ్యాంక్‌లను బలోపేతం చేస్తూ రైతన్నలకు సకాలంలో ఋణాలు ఇస్తూ ఋణమాఫీ పొందిన రైతన్నలకు మరలా తిరిగి ఋణాలు అందిస్తున్న డిసిసిబి బ్యాంక్‌లను బలోపేతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆశీర్వదిస్తే మళ్ళీ పోటీ చేస్తా..

- అన్నారుగూడెం గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దా.. - పట్టణాలకు ధీటుగా విద్యుత్ వెలుగులు..- సర్పంచ్ మారెళ్ళ మమత..

తల్లాడ, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త)

పట్టణాలకు ధీటుగా అన్నారుగూడెం గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపానని, ప్రజలు ఆశీర్వదిస్తే మళ్ళీ పోటీ చేస్తానని అన్నారుగూడెం సర్పంచ్ మారెళ్ళ మమత అన్నారు. మంగళవారం ఆమె "ప్రభాతవార్త" తో



మాట్లాడుతూ రాజకీయ చైతన్యవంతమైన అన్నారుగూడెంలో గతంలో రోడ్లు అధ్వాన్నంగా ఉండేవని, గ్రామపంచాయితీకి సరి అయిన బిల్డింగే లేదని, తాను సర్పంచ్‌గా ఎన్నికయ్యాక పంచాయితీకి రూ. 10 లక్షలు వెచ్చించి, గ్రామ పంచాయితీ భవనాన్ని సుందరవనంగా తీర్చిదిద్దటం జరిగిందని, అలాగే గ్రామంలో పెద్ద పెద్ద పట్టణాల్లో ఉండే విద్యుత్ కాంతులను అన్నారుగూడెంలో ఏర్పాటు చేయించి, గ్రామాభివృద్ధిలో తన మార్క్ ప్రదర్శించానని స్పష్టం చేయగా రానున్న పంచాయితీ ఎన్నికల్లో తిరిగి పోటీ చేస్తారా అని ప్రశ్నించగా.. గతంలో ప్రజల ఆశీర్వాదాలతోనే గెలిచానని, గెలిచిన నాలుగేళ్ళలో ప్రజల ఆకాంక్షలకు తగ్గట్లు అభివృద్ధి చేయటం జరిగిందని, ప్రజలు ఆశీర్వదిస్తానంటే ఎందుకు పోటీచేయకూడదని ప్రశ్నించారు. గ్రామపంచాయితీలకు మంజూరైన పైసాను గ్రామాభివృద్ధికే ఖర్చు చేయటంతో సీసీ రోడ్లు దాదాపు పూర్తయ్యాయని, లింక్ రోడ్లకు మాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదని తెలిపారు.



గ్రామపంచాయితీకి ఎన్ని ట్రాక్టర్లు ఉన్నాయని ప్రశ్నించగా రెండు ట్రాక్టర్లను గ్రామపంచాయితీకి మంజూరైన నిధుల నుండి ఒకేసారి నిధులు వెచ్చించి కొనుగోలు చేయటం జరిగిందని, కొన్ని సందర్భాల్లో తన స్వంత ట్రాక్టర్‌ను కూడా వినియోగించటం జరుగుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి సేవచేయాలనే లక్ష్యంతో గ్రామంలో పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులు, రైతు వేదికను నిర్మించడం జరిగిందని, రైతు వేదికకు చుట్టూ ప్రహరి లేకపోవడంతో కొంత ఇబ్బంది ఎదురవుతుందన్నారు. తాను సర్పంచ్‌గా ఎన్నికయ్యాక దాదాపు పది వేల మొక్కలకు పైగా నాటటం జరిగిందని, కోటి 30 లక్షల రూపాయల నిధులు వెచ్చించి, సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయటం జరిగిందని, గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రజలతో మమేకమై దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మహిళలకు టైలరింగ్‌పై శిక్షణ ఇప్పించి, లైన్స్ క్లబ్ భాగస్వామ్యంతో తమ కుటుంబం కూడా పేదలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయటం జరిగిందని అన్నారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా దాదాపు రూ. 51 లక్షలు వెచ్చించి సైన్స్ ల్యాబ్‌తో పాటు పాఠశాల



భవనానికి మరమ్మత్తులు చేయటం జరిగిందని, ఈ పనుల్లో తమకు నష్టం వచ్చినా రాజీ లేకుండా పిల్లలకు భవిష్యత్‌లో విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని సాంకేతిక పరిజ్ఞానంతో ల్యాబ్‌ను నిర్మించటం జరిగిందని తెలిపారు. తాను సర్పంచ్‌గా నాలుగేళ్ళు పూర్తి చేసుకోగా ఇప్పటి వరకు చేసిన పనులు తనకు సంతృప్తినిచ్చాయని, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారం ఉన్నట్లయితే ఇంకా అభివృద్ధి చేసేదానినని సర్పంచ్ తెలిపారు.

**సైన్స్ ల్యాబ్ జిల్లాలోనే ఆదర్శం.... మాదినేని నరసింహారావు, టీచర్**



ప్రజాప్రతినిధుల సహకారంతో పాఠశాలలో నిర్మించిన సైన్స్ ల్యాబ్ జిల్లాలోనే ఆదర్శంగా నిలిచిందని ఉపాధ్యాయుడు మాదినేని నరసింహారావు వెల్లడించారు. సర్పంచ్, ఎంపిపి ప్రత్యేక చొరవ తీసుకుని ల్యాబ్ నిర్మాణానికి సహకరించారని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీని పటిష్టపరచండి :బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా

పెనుబల్లి రూరల్ 19, (ప్రభాతవార్త):

బీజేపీ పార్టీని గ్రామ, బూత్ స్థాయి నుండి పటిష్టపరచాలని పార్టీ జిలా జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అన్నారు.

మంగళవారం మండల బీజేపీ అధ్యక్షులు బొర్రా నర్సిం నర్సింహారావు అధ్యక్షన జరిగిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా గల్లా సత్యనారాయణ, ఖమ్మం పార్లమెంటరీ ఇంచార్జ్ నంబూరి రామలింగేశ్వరరావులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కార్యకవర్గానికి పార్టీని పటిష్టపరిచేవిధంగా పలు మార్గాల దర్శకాలు సూచించారు. రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, సత్తుపల్లి నియోజకవర్గంలో కాషాయపు జెండా ఎగరవేయాలని, రైతాంగ సమస్యలపై పోరాటం చేయాలని, ప్రధాన నరేంద్ర మోదీ పాలన చూసి రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని బీజేపీ సర్కార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ మోర్చా అధ్యక్షుడు భాను, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్, జిల్లా సంస్థాగత కార్యదర్శి విష్ణుకాంత్, ఎస్సీ మోర్చా పేర్ల మహేష్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు బానోత్ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఒరుగంటి రాము తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య, రిక్షా కార్మికులకు దుప్పట్ల పంపిణి




కల్లూరు, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త)

కల్లూరులోని చారుగుండ్ల కృష్ణ సాహిత్, చుండూరి గౌతమిల జన్మదినోత్సవం సందర్భంగా వారి తల్లిదండ్రులు కిరణ్ కుమార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ. 20 వేలు విలువచేసే దుప్పట్లు 60 మందికి మంగళవారం పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతి రోజు పురవీధులలో పారిశుద్ధ్యాన్ని చేస్తూ ప్రజలకు రక్షణగా ఉంటున్నారని, అదే విధంగా రిక్షా కార్మికులు రవాణ విషయంలో సహాయకారిగా ఉంటూ ప్రజలకు సేవలందిస్తున్నారని ఈ సందర్భంగా వారన్నారు. ఈ సందర్భంగా కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కల్లూరు జోనల్ చైర్మన్ చలువాది నగేష్, అధ్యక్షులు దారా సురేష్, కార్యదర్శి లంకా అప్పల్నాయుడు, కోశాధికారి రాయల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లయ్య బంజర్‌లో పూజలందుకుంటున్న గణనాధుడు



కల్లూరు, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త)

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని పుల్లయ్య బంజర్‌లో గల శ్రీ రామాయలంలో ఏర్పాటు చేసిన గణనాధుడు పూజలందుకుంటున్నాడు. గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో కల్లూరు మండలంలోని 31 గ్రామపంచాయితీలలో వినాయక చవితి ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా పుల్లయ్య బంజర రామాలయంలో కొలువుదీరిన గణనాధుడికి మంగళవారం వి. శివలీల కృష్ణ దంపతులు, రామిశెట్టి రామకృష్ణ-అనూష దంపతులు పీఠలపై కూర్చుని గణనాధుడికి ప్రత్యేక పూజలు చేసి, ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్దబోయిన కృష్ణవేణి, రామాలయం అధ్యక్షులు మాడిశెట్టి దుర్గా ప్రసాద్, పుల్లయ్య బంజర్ యూత్ అధ్యక్షులు బుర్రి లక్ష్మణరావు, గ్రామస్తులు, యువత పాల్గొని గణనాధుడికి పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు అందుకుంటున్నారు.

## మాజీ సీఎం జలగం సోదరుడు మృతి

### జలగాన్ని పరామర్శించిన తుమ్మల, పొంగులేటి

సత్తుపల్లి, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త):



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి, స్వర్గీయ జలగం వెంగళరావు సోదరుడు ఆల్ ఇండియా యలమ సంఘం మాజీ అధ్యక్షుడు, కెప్టెన్ జలగం రామారావు మంగళవారం ఉదయం హైదరాబాదులో మృతి చెందారు. హైదరాబాదులో మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు స్వగృహంలో నివాసం ఉంటున్న కెప్టెన్ జలగం రామారావు (94) మృతి వార్త తెలియగానే మాజీ మంత్రి, కాంగ్రెస్ ప్రముఖులు, తుమ్మల నాగేశ్వరరావు, టిపిసిసి కాంగ్రెస్ ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిసిసిబి మాజీ అధ్యక్షులు మువ్వా విజయ్ బాబులు మంగళవారం ఆయన స్వగృహానికి వెళ్ళి పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జలగం ప్రసాద్‌కు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పదవులు ఆశించే వారికి కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదు



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీలో అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంచాలి తప్ప పదవులు ఆశించే వారికి కాంగ్రెస్ పార్టీ లో స్థానం లేదని పదవుల కోసం అయితే ఎంతో మంది సీనియర్లు వేచి ఉన్నారని విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వయంగా కొందరు వ్యక్తులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోగా అది జీర్ణించుకోలేని రాయల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించారు. సొంత పార్టీలో ఉంటూ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును విమర్శించడం తగదని అన్నారు. రాయల నాగేశ్వరరావు సొంత ప్రయోజనాల కోసం వివిధ పార్టీలు మారుకుంటూ వచ్చారని తండ్రి సీపీఎం పార్టీలో ఉంటే తండ్రిని పార్టీ మార్పించలేని వ్యక్తి ఇంకొకరిపై విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, ఎర్రగడ్డ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు, జోగులపాడు సర్పంచ్ నల్లబెల్లి లింగయ్య, అజ్మీర తండా సర్పంచ్ అజ్మీర రవి, ఖమ్మం మాజీ మార్కెట్ సభ్యులు గద్దల వెంకటయ్య, బీరోలు ఉప సర్పంచ్ మిరియాల విక్రమ్‌రెడ్డి, గోళ్ల లింగయ్య, అజ్మీర బాలాజీ, కొలిచలం వెంకటేశ్వర్లు, తాటికొండ కిరణ్, షేక్ గోరెమియ, గుంతేటి వెంకటేశ్వర్లు, ఉడుగు ఉపేందర్, షేక్ నజీర్, గద్దల సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు కె పుల్లయ్య డిమాండ్ చేశారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్‌ల శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేసి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచరకు రూ.10లక్ష, హెల్పర్‌కు రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. అదే విధంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్, చిరంజీవి, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పేరాయిగూడెంలో స్వచ్ఛతా హీ సేవ

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



మండల పరిధిలోని పేరాయి గూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ నార్లపాటి సుమతి ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలుచోట్ల పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని పంచాయతీ ప్రజలు ప్రతి ఒక్కరూ పారిశుధ్యానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీరామమూర్తి, పంచాయతీ కార్మికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు మద్దతు తెలిపిన జారె

అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ నాయకులు జారె ఆదినారాయణ మంగళవారం ఁద్దతు తెలిపారు. రింగ్‌రోడ్ సెంటర్‌లో సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ గ్రామాల్లో అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు అమోఘమని వీరిని తెలంగాణ ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని వారి యొక్క న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, అల్లాడి రామారావు, రమేష్, గోపి, ఫణి పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీస్‌ల దాడి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

గుట్టుచప్పుడు కాకుండా ఓ గృహంలో పేకాట ఆడుతుండగా పోలీస్‌లు దాడి చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని పేరాయిగూడెం గ్రామంలో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో దాడి చేయగా పేకాట ఆడుతున్న నలుగురు జూదర్లను అదుపులోకి తీసుకొని రూ.76వేల నగదు, నాలుగు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



గ్రామాలలో విజృంభిస్తున్న జ్వరాలను నివారించేందుకు ప్రభుత్వం వెంటనే వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజక వర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేసారు. మంగళవారం పిహెచ్‌సి నందు వైద్యాధికారికి వారు వినతిపత్రం అందచేసారు. గ్రామాలలో ఇంటికొక జ్వరపీడితులు ఉన్నారని వారు చెప్పారు. జ్వరాలు సోకటంతో గ్రామాలలో ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని వారు చెప్పారు. జ్వరాలతో పాటు వంటి నొప్పులు, మోకాళ్ళ నొప్పులతో జ్వరపీడితులు తల్లడిల్లి పోతున్నారని వారు చెప్పారు. ప్రభుత్వం వెంటనే వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి గ్రామాలలోని జ్వరపీడితులను ఆదుకోవాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు పాల్గొన్నారు.

## 7వ రోజుకు చేరిన రిలే దీక్షలు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు మంగళవారం నాటికి 7వ రోజుకు చేరాయి. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని వారు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల ఇంచార్జ్ పొట్టపింజర బాలస్వామి, నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, మాదాసు వెంకన్న, వడ్లమూడి హనుమంతరావు, వడ్లమూడి శ్రీను, నెమలి నరేష్, నాగయ్య, తోళ్ళ శ్రీను, పొట్టపింజర రవికిరణ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



వినాయక చవితి పర్వదినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు గౌతమబుద్ధ చక్రవర్తి సొసైటీ అధ్యక్షుడు కట్టెకోల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు షేక్.ఆసఫ్‌అలీ, కొమ్మూరి నరేష్, కాసాని నాగేశ్వరరావు, వాసం ప్రసాదు, సంజీవరాజు, దేవీప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యంలో పిల్లలకు తల్లిదండ్రుల సంరక్షణ ఎంతో ముఖ్యం

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :

బాల్యంలో పిల్లలకు తల్లిదండ్రుల సంరక్షణ లేక ఎంతో మంది పిల్లలు మానసిక స్థితి కోల్పోతున్నారని పిల్లలకు జన్మనిచ్చిన ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు యుక్త వయస్సు వచ్చే వరకు వారి సంరక్షణ చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని ఏకలవ్య చైల్డ్ డెవలప్మెంట్ సంస్థ చైర్మన్ కామల్ల సునీల్ సోమవారం పేర్కొన్నారు. సుమారు 6సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలోని దిల్సుక్ నగర్‌లో చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌ని నిర్వహిస్తున్నామని, సుమారు 10వేల మానసిక క్లాసులు ద్వారా అవగాహన కల్పించామని, ఎంతో మంది పిల్లలు మానసిక స్థితి నుంచి బయటపడి తన పని తాను చేసుకునే విధంగా తయారు



చేసామని, సామాన్య పిల్లలతో పాటు జీవనం సాగిస్తున్నారని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాలలో విశాఖపట్నం ఖమ్మం జిల్లాలో నూతన సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకి సెల్ ఫోన్లు దూరంగా ఉంచాలని, దాని ద్వారా ఎంతో మంది పిల్లలు సెల్ ఫోన్లకు బానిస అవుతున్నారని ఆయన వివరించారు. ఏకలవ్య సంస్థ ద్వారా మానసిక స్థితి లేని పిల్లలకు తక్కువ ఖర్చుతో థెరపి నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పిండిప్రోలు గ్రామానికి చెందిన కామల్ల సునీల్ హైదరాబాదు నగరంలో మానసిక మతిస్థిమితం లేని పిల్లలకు ఏకలవ్య చైల్డ్ సంస్థ ద్వారా అవగాహన సెంటర్‌ను నిర్వహిస్తున్నందుకు పిండిప్రోలు గ్రామస్తులు ఆయన ఎంతో అభినందిస్తున్నారు. ఇలాంటి సెంటర్లు మా ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.




## సినిమా షూటింగ్‌ను ప్రారంభించిన ఉన్నం



నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

ఆరెగూడెం గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం నందు శ్రీలక్ష్మీ సమ్మక్క క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోల్డ్ నెంబర్1 చిత్రం షూటింగ్‌ను సోమవారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య క్లాప్‌కొట్టి ప్రారంభించారు. అంతకు ముందు దేవుడి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మయ్య చిత్రం యూనిట్ బృందంకు శుభాకాంక్షలు చెప్పారు. సినిమా విజయవంతం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, చిత్రం డైరక్టర్, నటీనటులు, చిత్రం యూనిట్ సభ్యులు తునికిపాటి చారి, వడ్డె జగన్, గోరంట్ల కృష్ణయ్య, నున్న వెంకటేశ్వరరావు, కొమ్మినేని భాస్కరరావు, తిగుళ్ళ సత్యం, పూజారి ఇంగువ రామకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుడి పూజలు



నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

వినాయక చవితి పర్వదినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు వివిధ ప్రదేశాలు, కూడళ్ళలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన గణేష్ మండపం లలో ఘనంగా వినాయకుడి పూజలు జరిగాయి. వినాయకుడి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకు వచ్చి మండపాలలో ఉంచి పూజలు చేసారు. కోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు పట్టణ ఆర్యవైశ్య సంఘం గణేష్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అప్పన ధనుంజయరావు, సంఘం నాయకులు కందిమళ్ళ హరిబాబు, మందడపు నారాయణ, అయ్యప్ప శ్రీను, రాయపూడి రామారావు, అప్పన కార్తీక్, కందిబండ నాగరాజు, శ్రీను, పూజారి టి.మధుసూదనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీ నగదు రూపంలో ఇవ్వాలి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

గొర్రెల పథకం కోసం డీడీలు కట్టిన యాదవ, కురుమలకు అందరికి గొర్రెల పంపిణీ నగదు రూపంలో ఇవ్వాలని, ఈ నెల 22న ఖమ్మంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు చింతలచెర్వు కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. గొర్రెల పథకం కోసం డీడీలు కట్టి 14 నెలలు కావస్తున్నా నేటికి గొర్రెలు అందలేదని ఆయన చెప్పారు. అప్పులు తెచ్చి డీడీలు కట్టి రోజు రోజుకు వడ్డీలు పెరిగి యాదవ, కురుమలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. అయినా, ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని ఆయన అన్నారు. దళితబంధు, బిసిబంధు వంటి పథకాలకు లేని వాటాధనం యాదవ, కురుమలు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించారు. మునుగోడులో ఇచ్చిన హామీ మేరకు నగదు బదిలీ రూపంలో పథకంను అమలు చేయాలని లేనియెడల యాదవ, కురుమల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుశాకుల లింగయ్య, తెల్లగొర్ల లింగస్వామి, యడ్ల తిరుపతిరావు, మార్తి కొండలరావు, మల్లెబోయిన శ్రీను, యరదేశి నరసింహరావు, కనకబండి రమేష్, వలరాజు, సోముల జానయ్య, నాగేశ్వరరావు, పచ్చిపాల వెంకటేశ్వరరావు, ధనమూర్తి, ఆవుల వెంకన్న, నవీన్, మీగడ లింగరాజు, చిలకల వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి



జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :**
టీచర్ల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టీచర్ల యూనియన్ల ప్రతినిధులతో ప్రమోషన్లు , బదిలీల ప్రక్రియపై కలెక్టర్ సమావేశం నిర్వహించి యూనియన్ల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో టీచర్ల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 5 ప్రకారం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో బదిలీల నిమిత్తం టీచర్ల నుండి 3766 దరఖాస్తులు వచ్చినట్లు 3679 దరఖాస్తుల జిల్లా విద్యాధికారి చే ఆమోదించగా 87తిరస్కరణకు అయినట్లు ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయుల బదిలీలు చేపట్టి ఆ స్థానంలో స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి, స్కూల్ అసిస్టెంట్‌లకు బదిలీలు కాగానే ఆ స్థానంలో ఎస్జీటీలకు పదోన్నతి, ఆ తర్వాత ఎస్జీటీల బదిలీలు చేపట్టబడునని ఆయన తెలిపారు. బదిలీల్లో టీచర్ల గ్రీవెన్స్ లను వెంట వెంటనే పరిష్కరిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇప్పటి వరకు 375గ్రీవెన్సస రాగా, 372 గ్రీవెన్స్‌లకు సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సెలవులు, జీరో నమోదులు ఉన్న స్కూల్స్ మినహా అన్ని ఖాళీలను ప్రదర్శిస్తున్నట్లు ఆయన అన్నారు. స్పౌజ్ కేసులు విషయంలో ఆన్‌లైన్ సమస్యలు ఉంటే చర్యలు చేపడతామన్నారు. అన్ని జాబితాలు ప్రదర్శిస్తామని ఆయన తెలిపారు. మాన్యు 6 దరఖాస్తుల్లో ఉద్దేశ్య పూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే వెంటనే సరిదిద్దుకోవాలని లేనియెడ కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ల ప్రతినిధులు రోస్టర్, మెరిట్ లేకపోవడంతో స్కూల్ అసిస్టెంట్‌లకు ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ విషయంలో తప్పులు జరుగుతున్నట్లు తెలిపారు. స్పౌజ్ విషయంలో ఆప్షన్ ఇస్తే వారి స్పౌజ్ దగ్గరకే వెళ్ళాలని అన్నారు. గతంలో పదోన్నతులు తిరస్కరించిన వారికి నిబందనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ అన్ని పరిష్కరించక ప్రక్రియ చేపట్టాలన్నారు. 317 జీవో క్రింద బదిలీ అయిన వారి విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. జీవో 42ప్రకారం దివ్యాం గుల ప్రమోషన్లలో రిజర్వేషన్ పాటించాల న్నా రు. అన్నీన యూనియన్ల అభిప్రాయాలను విన్న కలెక్టర్, నిబంధనల మేరకు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనానికి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగవద్దు

-అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

-ఐటిడిఏ పీవోతో కలిసి నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న ప్రదేశానికి రాష్ట్రం నుంచి కాక ఇతర రాష్ట్రాల నుంచి గణేష్ నిమజ్జనం చేయడానికి భక్తులు వస్తుంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత మనపైన ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు. మంగళవారం గణేష్ నిమజ్జనం చేసే ప్రదేశాలను ఆమె ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంతో సుదూర ప్రాంతాల నుంచి గణేష్ నిమజ్జనం చేయడానికి భక్తులు వస్తూ ఉంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత మనపైన ఉందని, అలాగే పండుగ అయిన మూడో రోజు నుంచి వినాయక ప్రతిమలు గోదావరిలో నిమజ్జనం చేయడానికి భక్తులు వస్తారని, వారి కోసం ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చివరి రోజు చాలామంది భక్తులు వస్తున్నందున నిమజ్జనం చేసే చోట భారీ కేట్లు నిర్మించాలని, అలాగే క్రేన్లు, గజ ఈత గాళ్లను సిద్ధం చేసుకోవాలని, గోదావరి బ్రిడ్జిపై నుంచి వచ్చే వాహనాలు అలాగే చర్ల, కూనవరం నుంచి వచ్చే వాహనాల కొరకు ట్రాఫిక్ పోలీసు నియంత్రణ పాటించి ఎవరు ఇబ్బందులు పడకుండా క్రమ పద్ధతిలో వాహనాలను పంపంచారని, భక్తులు ఎవరు గోదావరిలో దిగకుండా చూసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రతిచోట లైటింగ్ శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే పబ్లిక్ అడ్రస్ సిస్టం ప్రకారము భక్తులందరికీ తెలియజేసే విధంగా సూచనలు ఇస్తూ ఉండాలని, ఐటీసీ సింగరేణి వారు ఏర్పాటు చేసిన క్రేన్లను సిద్ధంగా ఉంచుకొని వచ్చిన వినాయక ప్రతిమలను భక్తులు రాకుండా వారే స్వయంగా గోదావరి నిమర్జనం చేసే విధంగా చూసుకోవాలని, ప్రతి రెండు గంటలకు ఒకసారి శానిటేషన్ సిబ్బంది చెత్త ఏర్పడకుండా శుభ్రం చేస్తూ ఉండాలని, అక్కడక్కడ డస్ట్ బీన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని, అవసరమైతే స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన శిబిరాలలో వారికి మంచినీళ్లతో పాటు అల్పాహారము అందే విధంగా సంబంధిత ఆర్డీఓ చూసుకోవాలని, ఏమాత్రం నిర్లక్ష్యం జరిగిన సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. పోలీస్ శాఖ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసు, ఫైర్ శాఖ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండి భద్రాచలం గోదావరిలో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడానికి వచ్చే భక్తులకు సహాయ సహకారాలు అందించి, వారు నిమజ్జనం చేసిన తర్వాత శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని వారి గమ్య సురక్షితంగా వెళ్లే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, ఆర్డిఓ మంగీలాల్, పరితోజ్ పంకజ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(మావోయిస్టు) పార్టీ స్థాపన దినాన్ని విప్లవోత్సాహంతో జరుపుకోండి

-సీపీఐ మావోయిస్టు మణుగూరు

-పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి మంగ్తు


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
మణుగూరు-పాల్వంచ ఏరియా క

**చర్ల, ప్రభాతవార్త :**
2023 సెప్టెంబర్ 21 నుండి 27 వరకు పార్టీ స్థాపన దనాన్ని విప్లవోత్సహంతో విప్లవ సంకల్పంతో జరుపుకోవాలని, విప్లవోద్యమాన్ని నిర్మూలించ తలపెట్టిన విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకాన్ని ఓడించి సీపీఐ (మావోయిస్టు) బలోపేతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) మణుగూరు – పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి మంగ్తూ సోమవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. అమరులు అందించిన స్ఫూర్తితో తెలంగాణలో మావోయిస్టు పార్టీని బలోపేతం, దండకారణ్యం, బీహార్, ఝార్ఖండ్, తూర్పు బీహార్, ఈశాన్య జార్ఖండ్‌లను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ముందుకు సాగుద్దామని, ప్రజా పునాదిని పార్టీ పీఎల్‌జీఏ విప్లవ ప్రజా పునాదిని బలోపేతం చేద్దామని, వర్గ పోరాటాన్ని గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేసేందుకు విస్తృతం చేయాలని, దీర్ఘకాలిక ప్రజా యుద్ధాన్ని తీవ్రతరం చేసేందుకు ఏరియా ఉద్యమాలను పెంపొదిద్దామని, ప్రతిఘాతుక వ్యూహాత్మక సురజ్‌కుడ్ పథకాన్ని తిప్పికొడుద్దాం, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజాన్ని ఓడిద్దామని పిలుపునిచ్చారు. ఫాసిజం నుండి ప్రజలను కాపాడుకుందామని, బూటకపు న్యూ ఇండియా కాదు నూతన ప్రజాస్వామిక ఇండియా కావాలి, సామ్రాజ్య వాద వ్యతిరేక దళారీ నిరంకుశ పెట్టుబడి దారి వ్యతిరేక భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాన్ని తీవ్రతం విస్తృతం చేద్దామని పిలుపునిచ్చారు.

# గణనాథుడికి ప్రత్యేక పూజలు



ముమ్మరంగా నవరాత్రి ఉత్సవాలు



**ప్రభాతవార్త, ఖమ్మం– సెప్టెంబర్ 19**
గణపతి నవరాత్రి ఉత్సవాలు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. అన్ని విఘ్నాలు తొలగిపోయి ప్రజలందరూ ఆయురారోగ్యాలు సిరిసంపదలు కలగజేయాలని ఆకాంక్షిస్తూ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని పదవ డివిజన్ చైతన్యనగర్ రోడ్ నెంబర్ 7 చందమామ అపార్ట్‌మెంట్ లో మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ప్రత్యేకంగా మండపాన్ని విద్యు దీపాలు మామిడి తోరణాలతో అలంకరించి వినాయకచవితి పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపు కున్నారు. అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న కుటుంబసభ్యులందరూ గణేశ్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. వినాయక చవితిని ఆనవాయితీగా జరుపుకునే పండుగ రోజున పూజారి విశేష పూజలందించారు. అపార్ట్‌మెంట్ అసోసియేషన్ కమిటీ ఆద్వర్యంలో జరిగిన చవితి ఉత్సవాలను వైభవంగా కనులవిందుగా భక్తులు వీక్షించారు కమిటీ అధ్యక్షుడు తెడ్డు రమేష్, కల్పన దంపతులు సి.ఐ. తాటిపాముల సురేష్, ఇందు దంపతులు పీటలమీద కూర్చుని పూజలు చేశారు. వినాయకుడికి ఇష్టమైన ఉండ్రాళ్ళు, కుడుములు మొదలయిన ప్రసాదాలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గణనాథుని కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు భక్తిగేయాలు, ఆటపాటలతో వినాయకమండపం వద్ద సందడి చేశారు.

# నీట మునిగిన సీతమ్మవారి నారచీరల ప్రదేశం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల వద్ద సీతవాగు సమీపంలో ఉన్న సీతమ్మవారి నారచీరల ప్రదేశం గోదావరి ఎగపోటు వల్ల నీటిలో మునిగింది. గోదావరి ఎగువన వర్షాలు కురవడంతో తాలిపేరు ప్రాజెక్టు నుండి వరద నీటిని వదలడంతో గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ వస్తుంది. ఈ క్రమంలో గోదావరి నీటిమట్టం పెరగడంతో ఎగపోటు వల్ల సీతవాగులోకి భారీగా గోదావరి వరద ప్రవేశించి సీతవాగును ముంచెత్తింది. దీంతో సీతవాగు ప్రాంతంలో




ఉన్న సీతమ్మవారి నారచీరల ప్రదేశం, సీతవాగు, తదితర ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. పర్ణశాలకు వచ్చిన యాత్రికులు నారచీరల ప్రదేశం నీటిలో మునిగిపోవడంతో ఆ ప్రదేశాన్ని తిలకించకుండా వెనుతిరిగి వెళ్తున్నారు.